# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 26 | సోమవారం 27-01-2025 | పేజీలు : 12 | వెల-6




# విజయవాడలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు





**విజయవాడ చీఫ్ బ్యూరో జనవరి 26 పల్లె వెలుగు**

విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు రిపబ్లిక్ డే సందం ర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పాల్గొన్న సీఎం చంద్రబాబునాయుడు దంపతులు, డిప్యూటీ సీఎం పవన్ కల్యా ణ్, మంత్రి నారా లోకేశ్ మంత్రి సవితతో పాటు పలువురు మంత్రులు, అధికారులు. రిపబ్లిక్ సందర్భంగా ఏర్పాటు చేసిన శకటాలు ఆహూతులను అలరించాయి విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన అధికారులకు





మెమోంటోలు, సర్టిఫికెట్లు అందజేసిన గవర్నర్ అబ్దుల నజీర్... రాష్ట్ర ప్రజలు అభివ ృద్ధిని కోరుకుం టున్నారు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ విజయవాడ చీఫ్ బ్యూరో జనవరి 26 నంది పత్రిక ఘనంగా గణతంత్ర వేడుకలు విజయవాడ లోని ఇందిరాగాంధీ మున్సిపల్ గ్రౌండ్ లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభివ ృద్ధి కోరుకుంటున్నారని ఆయన అన్నారు ప్రజల ఆకాంక్షలు నెరవేర్చి దిశగా పనిచేస్తుందని చెప్పారు గత ప్రభుత్వం భారీగా అప్పులు చేసి సమస్యలు స ృష్టించింది అన్నారు విశాఖ స్టీల్ ప్లాంట్ ను కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ వచ్చేలా చేసినట్లు పేర్కొన్నారు స్వరా?ంధ్ర విజన్ దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు ప్రజలకు ఆరోగ్యం ఐశ్వర్యం ఆనందం కలగాలని తమ తమ నినాదం అని చెప్పారు 10 సూత్రాల అమలు ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధిస్తామని గవర్నర్ వివరించారు










## రిపబ్లిక్ డే పరేడ్‌లో ఏపీ శకటం కాన్సెప్ట్



ఢిల్లీలోని కర్తవ్య పథ్ లో
రిపబ్లిక్ డే వేడుకలు
ఏటికొప్పాక బొమ్మలు
కాన్సెప్ట్ తో ఏపీ శకటం
అందరి దృష్టిని
ఆకర్షించిన ఏపీ శకటం

వివరాలు 2లో







## రాజ్ భవన్‌లో ఎట్ హోం

### హాజరైన చంద్రబాబు, పవన్, లోకేశ్...

ఇవాళ రిపబ్లిక్ డే వేడుకలు ముగిసిన అనంతరం, విజయ వాడ రాజ్ భవన్ లో ఎట్ హెూం కార్యక్రమం నిర్వహించారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వ ర్యంలో ఏర్పాటైన ఈ కార్యక్ర మానికి కూటమి ప్రభుత్వ ప్రము ఖులు, ప్రభుత్వ ఉన్నతాధి కారు లు, న్యాయమూర్తులు తదితరులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి ఈ కార్య క్రమానికి విచ్చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, నారాయణ, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, సవిత, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘు రామక ృష?రాజు, ఎమ్మెల్యేలు, ఏపీ హైకోర్టు సీజే, జడ్జిలు, సీఎస్, డీజీపీ, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు హాజర య్యారు. ఎట్ హెూం సందర్భంగా గవర్నర్... అతిథులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఆద్యంతం ఉల్లాసభరితంగా సాగింది.

రిపబ్లిక్ డే వేడుకల అనంతరం విజయవాడలో
ఎట్ హెూం కార్యక్రమం
హాజరైన కూటమి ప్రభుత్వ పెద్దలు,
ఉన్నతాధికారులు, న్యాయమూర్తులు
అతిథులకు అల్పాహార విందు ఇచ్చిన గవర్నర్ అబ్దుల్ నజీర్





# ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ ఎట్ హోం












## నేటి రిపబ్లిక్ డే పరేడ్ లో ఏపీ శకటం కాన్సెప్ట్

నేడు భారత రిపబ్లిక్ డే (జనవరి 26) సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్య పథ్ లో నిర్వహించిన పరేడ్ కార్యక్రమం దేశ సమగ్రతను, సత్తాను, సాంస్కృతిక వైవిధ్యాన్ని, రక్షణ రంగ పాటవాన్ని చాటేలా అత్యంత ఘనంగా సాగింది. ఈ రిపబ్లిక్ డే పరేడ్ లో వివిధ రాష్ట్రాల శకటాలు అందరినీ అలరించాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కూడా శకటం ఈ పరేడ్ లో పాల్గొంది. ఏపీ శకటాన్ని ప్రఖ్యాత ఏటికొప్పాక బొమ్మలు కాన్సెప్ట్ తో రూపొందించారు. ఎటు చూసినా నునుపుగా ఉండే కర్రతో తయారు చేసే ఈ బొమ్మలు సృజనాత్మకతకు మారుపేరులా నిలుస్తాయి. ప్రధాని నరేంద్ర మోదీ కూడా వివిధ సందర్భాల్లో ఏటికొప్పాక బొమ్మల విశిష్టతను కొనియాడారు. దేశ విదేశాల్లో ఎంతో ఖ్యాతి పొందిన ఈ బొమ్మలే కాన్సెప్ట్ గా నేడు ఏపీ శకటం రిపబ్లిక్ డే వేడుకల్లో అందరి దృష్టిని ఆకర్షించింది. ఏపీ శకటం ముందు భాగంలో వినాయకుడి బొమ్మ, వెనుకభాగంలో వెంకటేశ్వరస్వామి బొమ్మలు ఏర్పాటు చేశారు. బొమ్మలు బొమ్మలు... ఏటికొప్పాక బొమ్మలు అంటూ సాగే గీతానికి కొందరు కళాకారులు నర్తిస్తుండగా, ఏపీ శకటం ముందుకు సాగిపోయింది.






















# భారత జాతీయ దినోత్సవ పతాకం ఎగురవేస్తున్న మహిళ.



**మంత్రాలయం జనవరి 20 పల్లె వెలుగు** రాభారతావనిలో భారత1947 ఆగస్టు 15నే భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చినా 1950 లోనే దేశానికి అసలైన స్వరాజ్యం వచ్చింది. భారత్ గణతంత్ర దేశంగా 1950 జనవరి 26న భారత్ అవతరించింది.1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. ఈ కారణంగానే ఏటా అదే తేదీన రిపబ్లిక్ డే జరుపుకుంటున్నాం. అయితే జనవరి 26వ తేదీనే రిపబ్లిక్ డే జరుపుకోవడానికి బలమైన కారణం ఉంది. వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26వ తేదీన ఆమోదించారు. అయితే అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు వేచి చూశారు. జలియన్‌వాలాబాగ్ ఉదంతం తరువాత భారతదేశ నాయకులు లాహెూర్ వేదికగా 1930 జనవరి 26న కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో మొదటి సారిగా సంపూర? స్వరాజ్యం తీర్మానం చేశారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంలో రావీ నది ఒడ్డున జెండా ఎగురవేసి భారతీయుల స్వాతంత్ర నినాదాన్ని బ్రిటిష్ పాలకులకు గట్టిగా వినిపించారు. ఈ క్రమంలోనే అంతటి ప్రాధాన్యం ఉన్న తేదీకి చరిత్రలో చిరస్థాయి కల్పించాలన్న ఉద్దేశంతో నవభారత నాయకుల రాజ్యాంగ రచన 1949 లో పూర్తయినా, మరో రెండు నెలలు ఆగి 1950 జనవరి 26 నుంచి దానిని అమల్లోకి తెచ్చారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి ఒక రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శనికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారు. దీనికి అధ్యక్షుడిగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్, రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ అంబేద్కర్‌ను నియమించారు.1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని.. రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండు సంవత్సరాల 11 నెలల, 18 రోజుల కాలం పట్టింది. రాజ్యాంగ రచనకు మొత్తం రూ.64 లక్షలు ఖర్చయ్యింది. జనవరి 26, 1950తో బ్రిటిష్ కాలం నాటి భారత ప్రభుత్వ చట్టం 1935 రద్దయ్యింది. ఆ తర్వాత భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. భారత రాజ్యాంగం. ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగం. విదేశీ పాలన పూర్తిగా అంతరించి స్వదేశీయుల చేతిలోకి భారత దేశం వచ్చిన శుభసందరరేగా ప్రతిఏటా జనవరి 26 రిపబ్లిక్ డే పరేడ్ నిర్వహిస్తారు.

# ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నంద్యాల ప్రతినిధి. జనవరి 26 .పల్లె వెలుగు** 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.భారతదేశం లో గణ తంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందరరేగా ప్రతి సంవత్సరం జనవరి 26న భారత గణతంత్ర దినోత్సవం గా ఘనంగా నిర్వహించుకుంటున్నాం 1950 జనవరి 26 లో భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశప రిపాలన కు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగ సభలో1949 నవంబరు 26న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిరవించేందుకు 1950 జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర?యించారు. జనవరి 26 నే ఇందుకు చారిత్రికమైన కారణం ఉంది. 1930లో భారత జాతీయ కాంగ్రెస్ పూర? స్వరాజ్‌ని ఆ రోజే ప్రకటించుకుంది. అందుకు సంపూర? స్వరాజ్యమైన రాజ్యాంగం అమలు చేయాలని నిర?యించారు. భారతదేశానికి సంబంధించిన రాజ్యాంగం మనకు అందించిన మౌలిక హక్కులను కాపాడుకుంటూ. ప్రాథమిక విధులను నిర్వహిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేద్దాం. రాజ్యాంగ సూర్తి ప్రదాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ని భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన దేవుడిగా మనమందరము ప్రతి నిత్యము వారిని పూజించుకోవాలి ప్రధానమంత్రి మోడీ సవిధానాన్ని కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది ఈ రాజ్యాంగం వల్లనే ప్రధానమంత్రిని కాగలిగాను అని వారు మర్చిపోకూడదు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి ఊకొట్టు వాసు, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్ జిల్లా కోశాధికారి ఎస్ వై డి ప్రసాద్, మైనార్టీ సీనియర్ నాయకులు, చబోలి సలాం , అహ్మద్ హుస్సేన్, భాష తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

# లోక కళ్యాణం కోసమే శ్రీ సుదర్శన యాగం





**ఆధ్యాత్మిక కేంద్రం నంద్యాల**
**సనాతన ధర్మమే భారతీయుల మనో బలం.**
**21 హెూమాలు, 300 మంది దంపతులచే**
**భక్తి శ్రద్దలతో శ్రీ సుదర్శన,**
**శ్రీ సుబ్రహ్మణ్యం యాగం**
**- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి**

**నంద్యాల ప్రతినిధి. జనవరి 26. పల్లె వెలుగు** ):సనాతన ధర్మమే భారతీయుల మనో దైర్యం, బలం అని , దృష్టి ధోషాలు, నర దృష్టి, శత్రు బాధలు, చెడు కలలు, అనారోగ్య సమస్యలు, అంతుచిక్కని మనో వ్యథ, తదితర రుగ్మతలకు ఔషదంగా, విశేష రీతిలో ఉపాసించే దైవం శ్రీ సుదర్శ మూర్తి అని, సర్ప, కాలసర్ప, సంతాన, పిత ృ, రాహు, కేతు ధోషాలు తొలగించి విశేష ఫలితాన్ని, జ్ఞానాన్ని అనుగ్రహించే దైవం శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి అని, ప్రీతిగా, అష్టనాగ, అశ్లేషా బలి పూజ సహిత శ్రీ సుబ్రహ్మణ్యం యాగం లోక కళ్యాణం కోసం సత్సంకల్పంతో నంద్యాల సంజీవనగర్ శ్రీ కోదండ రామాలయంలో ఐదు రోజులుగా ఆలయ చైర్మన్ సముద్రాల సూరయ్య, ప్రధాన కార్యదర్శి వంకదార మధుసూదనరావు, ప్రధాన అర్చకులు యాదవల్లి కార్తికేయ శర్మల పర్యవేక్షణలో 21 హెూమాలు, 300 మంది దంపతులచే ఈ మహా యజ్ఞం, శ్రీ సుదర్శన యాగం నిర్వహించడం ఎంతో పుణ్య కార్యక్రమం అని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు.

నవ నందులు, నవ నరసింహ క్షేత్రాల నిలయం, అష్టదశ శక్తి పీఠం, జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీశైలం, అదుతే జల సంపన్నుడు మహానంధీశ్వరుడుతో పాటు అనేక శైవ, వైష్టవ క్షేత్రాలు, నందవరం శ్రీ చౌదేశ్వరీ దేవి తదితర అమ్మవారి ఆలయాలకు నంద్యాల జిల్లా ప్రసిద్ధి అని, నంద్యాల పట్టణం పవిత్రమైన పుణ్యభూమి అని, జిల్లాలోని నూటికి 98 శాతం మంచివారి దీవెనలతో తన కూతురు డాక్టర్ బైరెడ్డి శబరి ని నంద్యాల ఎంపీ గా గెలిపించారని జిల్లా ప్రజల రుణం తీర్చుకునేందుకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం నంద్యాల సంజీవనగర్ శ్రీ కోదండ రామాలయంలో శ్రీ మహా సుదర్శన యాగ పూర్వక అష్ట నాగ అశ్లోషా బలి పూజ సహిత శ్రీ సుబ్రహ్మణ్య యాగ పూజలలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొని విశేష పూజలు చేశారు. అనంతరం పూర?హుతి క్రతువులో పాల్గొన్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కి పూర?కుంభ స్వాగతం పలికి యాగం అనంతరం ఆలయ చైర్మన్, ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ మర్యాదలతో సన్మానం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## మాస్టర్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నంద్యాల ప్రతినిధి. జనవరి 26 .పల్లె వెలుగు** నంద్యాల నడిగడ్డలోని మాస్టర్ పబ్లిక్ స్కూల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని స్కూల్ కరస్పాండెంట్ హాలీమా తెలిపారు .ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ దస్తగిరి పర్ల జండా ఆవిష్కరించి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందరరేగా స్కూల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక



కార్యక్రమాలు వేషధారణలు అందరినీ అలరించాయి.ఇటీవల జరిగిన మాథ్స్ అబకస్ జోనల్ స్థాయి పోటీలలో డివిజన్ స్థాయిలో ప్రతిమ బహుమతి సాధించిన విద్యార్థినికి, అందులో పాల్గొన్న విద్యార్థులకు, అలాగే బాలోత్సవంలో, ఐఎంఏ వారి




ఉపన్యాస పోటీలలో పాల్గొన్న విద్యార్థులను వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది.

## దేశ ప్రజల శక్తివంతమైన ఆయుధం ఏదైనా ఉంది అని అంటే అది ఒక మన రాజ్యాంగ గ్రంథమే..

**విద్యార్థులతో పాటు ప్రతి పౌరులు రాజ్యాంగం పై అవగాహన కలిగి ఉండాలి మాజీ జెడ్పీటిసి యామాగురప్ప.**



**శిరివెళ్ల:- పల్లె వెలుగు** భారతదేశ ప్రజల అత్యంత శక్తివంతమైనటువంటి ఆయుధం ఏదైనా ఉంది అని అంటే అది ఒక భారత దేశ రాజ్యాంగ గ్రంథమే అని మాజీ జెడ్పిటిసి యామాగురప్ప పేర్కొన్నారు. మండల పరిధిలోని కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ లో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు మాజీ జెడ్పీటీసీ యామ గురప్ప చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు. ఈ సందరరేగా యామ గుర్రప్ప మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బ్రిటీష్ పరిపాలనలోని చట్టాలకు స్వస్తిచెప్పి మహనీయుడు డా??బాబాసాహేబ్ బి.ఆర్. అంబేద్కర్ గారు మరియు ఇతర కమిటీ ప్రతినిధులు రచించిన భారతరాజ్యంగం1950 జనవరి 26వ తేదీన అమలులోనికి వచ్చిందన్నారు. భారతదేశం సర్వసత్తాక స్వాతంత్ర్య ప్రజాస్వామ్య సామ్యవాద లౌకిక గణతంత్ర్య దేశంగా ఆవిర్భవించిన రోజునే మనం భారత గణతంత్ర దినోత్సవంగా వేడుకలు జరుపుకుంటున్నామని యమ గుర్రప్ప విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. ఈ రోజున భారత ప్రభుత్వం రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవంగా వేడుకలను జరుపుతుందన్నారు. భారతదేశ సమాజంలోని ప్రతి పౌరులకు సమాన హక్కులు కల్పించి స్వేఛాస్వాతంత్రాన్ని అందించిన భారత దేశ రాజ్యాంగ పీఠికను ప్రజాస్వామ్యాన్ని కాపాడు కోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థినీ విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని చదివి అవగాహన కలిగి ఉండాలని అందులోని న్యాయ సూత్రాలు చట్టాలు ప్రాథమిక సూత్రాలు హక్కులు మనిషి జీవిత కాలమంతా ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ లెక్చరర్లు అధ్యాపకులు ఉపాధ్యాయులు అధ్యాపకేతర సిబ్బంది మరియు కాదర భాదర బ్రహ్మయ్య, బాల చంద్రుడు,ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల ధన,మాన,ప్రాణ త్యాగాల సమాహారమే ఈ గణతంత్ర దినోత్సవం



**రుద్రవరం ప్రతినిధి జనవరి 26 పల్లె వెలుగు** మండలలంలోని చిత్రేనిపల్లె గ్రామంలో 76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఎంపీపీ స్కూల్, సచివాలయం నందు ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య త్రివర? పతాకం ఎగురవేశారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ సర్వసత్తాక గణతంత్ర భారతదేశం అవతరించిన రోజు జనవరి 26 సంవత్సరానికి వచ్చే ఒక పండుగ మాత్రమే కాదు...ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు నవంబర్ 26న రాజ్యాంగాన్ని సమర్పించినా జనవరి 26 1930 న జలియన్ వాలా బాగ్ దురాగతం వలన ఉలిక్కిపడి లేచిన స్వతంత్ర సమరయోధులు లాహెూరు లో రావిచెట్టు నది ఒడ్డున త్రివర? ఎగురు వేసి సంపూర? స్వరాజ్య కాంక్ష ని బ్రిటిష్ వారికి బలంగా తెలియజేసిన రోజు జనవరి 26 కాబట్టి మూడు నెలలు అనంతరం ఈ రాజ్యాంగాన్ని జాతికి 1950 జనవరి 26 న అంకితం చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం తో జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి గణతంత్ర దినోత్సవం... గత సంవత్సరాల తాడిత,పీడిత ప్రజల కష్టాలను తీర్చి అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలను అందే విధంగా సామ్రాజ్యవాదాన్ని ముందుకు తీసుకెళుతున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి మరియు దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అని తెలుపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కోరే సంజీవరాయుడు, గ్రామ సర్పంచి గుండా లక్ష్మీదేవి, రుద్రవరం మండలం జనసేన నాయకులు రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, టిడిపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నార



# విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే విద్యార్థులకు మంచి భవిష్యత్.

**గుజ్జుల గౌరీశ్వర నాయుడు.**

**శ్రీ లక్ష్మీ ఫర్టిలైజర్స్ అండ్ ఫెర్టిసైడ్ అధినేత.**

**నందికొట్కూరు జనవరి 26 పల్లె వెలుగు** విద్యార్థి దశలో విద్యార్థులు ఆసక్తి కలిగిన విభాగాలలో విద్యతోపాటు క్రీడల్లో ఉత్తమంగారానిస్తే భవిష్యత్ లో వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని శ్రీలక్ష్మి పర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ అధినేత గుజ్జుల గౌరీశ్వర నాయుడు అన్నారు. ఆదివారం పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (కోట ) నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరి ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి 2 శ్రీనివాసులు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మల్లికార్జున, శ్రీ లక్ష్మీ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ అధినేత గుజ్జుల గౌరీశ్వర నాయుడు హాజరయ్యారు. వేడుకలను ఉద్దేశించి మండల విద్యాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం దేశ గౌరవాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. నేడు భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన దినంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు మాట్లాడుతూ పాఠశాల విద్య విద్యార్థి దశలో అతి కీలకమైనదన్నారు. ఈ దశలోనే విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో ఉపాధ్యాయులు బోధించే విద్యను అభ్యసించాలన్నారు. విద్యతోపాటుగా నేడు దేశంలో క్రీడా రంగానికి అధిక ప్రాముఖ్యత ఇస్తుందన్న విషయాన్ని గుర్తు చేశారు. చదువులో ఉత్తమంగా రాణిస్తే ఏ విధంగా అయితే మంచి భవిష్యత్తు ఉంటుందో క్రీడల్లో కూడా అత్యుత్తమంగా రాణిస్తే వారికి కూడా మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. శారీరక దాడుర్యాని ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. అందుకే చదువుతోపాటు క్రీడల్లో రాణించే విద్యార్థులకు క్రీడా సామాగ్రి కిట్లను అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.



సద్వినియోగం చేసుకొని రాణించాలని ఆయన విద్యార్థులను కోరారు. తమ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేసిన దాతలైన గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు, పూసపాటి అహోబిలం, మాలే రాజేష్, చిత్రాల ఉపేంద్ర లను మండల విద్యాధికారి శ్రీనివాసులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటుగా పాఠశాల సిబ్బంది వారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి కార్యాలయంలో ఘనంగా 76 గణతంత్ర వేడుకలు



**దొర్నిపాడు జనవరి 26 పల్లె వెలుగు** దొర్నిపాడు మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న సచివాలయాలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటుమండల కేంద్రమైన దొర్నిపాడులో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రిపబ్లిక్ డే సందర్భంగా మండల పోలీస్ స్టేషన్లో ఎస్.ఐ.వెంకటేష్ పతాకావిష్కరణ చేశారు. మండల రెవెన్యూ కార్యాలయంలో మండల తహసిల్దార్ సుభద్ర, మండల పరిషత్ కార్యాలయంలో ఎం.పీ.డీ.వో సావిత్రి జడ్పీ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు గోవిం దిన్నే గ్రామంలో సర్పంచ్ మిద్దె బాలయ్య ప్రభుత్వ అధికారులు మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 200 సంవత్సరాల బ్రిటిష్ పాలన విముక్తికి ఎందరో వీరుల త్యాగ ఫలితంగా గాంధీజీ నాయకత్వంలో 1947 సంవత్సరం ఆగస్టు 15న స్వాతంత్రం సిద్ధించిందన్నారు జనవరి 26న భారతదేశ సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగంగా అవతరించిందని వారన్నారు దేశానికి రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజైన రిపబ్లిక్ డే శుభాకాంక్షలను ప్రజలకు, సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులతోపాటు టిడిపి నాయకులు వాసు ,అంజి ,హరి బాబు, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు



# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు





**ఆసుపత్రి సూపరింటెండెంట్,**

**డా..వెంకటేశ్వర్లు,**

**కర్నూలు పల్లె వెలుగు ..** ఆసుపత్రి సూపరింటెండెంట్ ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురేశారు. అనంతరం వారి సందేశంను ఇవ్వడమైనది. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలకు విచ్చేసిన డాక్టర్లకు మరియు వైద్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎందరో అమరవీరులను మరియు వారి త్యాగాలను కృతజ్ఞతగా స్మరించుకున్నారు. ఆసుపత్రిలోని వైద్య అధ్యాపకులు డా.డి.చక్రవర్తి (జనరల్ సర్జరీ), డా.టి.కుమూడా (అసోసియేట్ ప్రొఫెసర్, గైనిక్), డా.పుండరీకాక్షయ్య (అసిస్టెంట్ ప్రొఫెసర్ న్యూరో సర్జరీ), ఆసుపత్రి ఏడి, రమేష్ బాబు, మరియు ఇతర సిబ్బందికి ప్రశంసా పత్రాలతో బహూకరించినట్లు తెలిపారు.


**ఆస్పత్రిలో జరిగిన వివిధ అభివృద్ధి పనులు**

ఆసుపత్రి పలు విభాగానికి డెవలప్మెంట్ చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఓపి 333 వెల్నెస్ క్లినిక్ ను ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఆసుపత్రిలోని ఈ డిజిటల్ ఓపి మరియు ఐపి సేవలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు.ఆసుపత్రిలో త్వరలో పెయిన్ బ్లాక్ రూమ్స్ అందుబాటులోకి వస్తాయని అన్నారు.ఆసుపత్రిలో అత్యాధునిక యంత్రాలతో సిటీ స్కానింగ్, ఎమ్మారై %వీ=×% , కేథలబ్ మిషిన్, న్యూ డయాగ్నస్టిక్ బ్లాక్ నుండి పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలియజేశారు.ఆసుపత్రిలోని స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ విభాగానికి అధునాతనమైన యంత్రాలతో త్వరలో పూర్తిస్థాయి సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఆసుపత్రిలో వైద్యులు మరియు వైద్య సిబ్బంది అందరూ వారి సేవలు మెరుగుపరచాలని అన్నారు.

నేను మరోసారి మీ అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తలియజేస్తున్నా అని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్, డా.శ్రీరాములు, %జూ=మీా%, డా.వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివబాల నగాంజన్, డా.కిరణ్ కుమార్, ఆసుపత్రి ఏడి, రమేష్ బాబు, నర్సింగ్ సూపరింటెండెంట్, సావిత్రిబాయి, మరియు డాక్టర్లు, మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, తెలిపారు.

## కర్నూలు మెడికల్ కాలేజీలో ఘనంగా రిపబ్లిక్ డే ఉత్సవాలు..





**కర్నూలు పల్లె వెలుగు** ...కర్నూలు మెడికల్ కళాశాల యందు అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ మెడికల్ %డ% కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది. గణతంత్ర ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరిండెంట్ డా.కె.వెంకటేశ్వర్లు, రీజినల్ ఐ హాస్పిటల్ సూపరిండెంట్ డా. పృథ్వీ వెంకటేష్, వైస్ ప్రిన్సిపల్ లు డాక్టర్ హరి చరణ్, డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ రేణుక, డిప్యూటీ సూపరిండెంట్ శ్రీరాములు డా కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పీజీ విద్యార్థులు, యూజీ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది. అనంతరం వివిధ అంశాలలో ప్రతిభ కనపరించిన అధ్యాపక, బృందానికి విద్యార్థులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.

# భారత రాజ్యాంగం పవిత్ర గ్రంథం



**మేయర్ బి.వై. రామయ్య, కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు**

**నగరపాలకలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**కర్నూలు పల్లె వెలుగు** భారత రాజ్యాంగం అన్ని వర్గాల ప్రజలకు పవిత్ర గ్రంథం లాంటిదని నగరపాలక మేయర్ బి.వై. రామయ్య, కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, నగరపాలక



కార్యాలయ ఆవరణలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కమిషనర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమర యోధులు మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌ల చిత్రపటాలకు నివాళులర్పించారు. వేదికపై మేయర్, కమిషనర్, విభాగాధిపతులు ప్రసంగించారు. వివిధ విభాగాల్లో ఉత్తమ సేవ అందిస్తున్న ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష?, మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఎస్ఈ రాజశేఖర్, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయోలు, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్లు ఏ.వి. రమేష్ బాబు, మంజూర్ బాష, రామక్రిష?, తదితరులు పాల్గొన్నారు.



## దినసరి కూలీతో కిమ్స్ హాస్పిటల్ లో జెండా వందనం

**అవయవ దాత కుటుంబానికి దక్కిన అరుదైన గౌరవం**

**కర్నూలు పల్లె వెలుగు** ...అవయవ దాత భార్యతో జెండా వందనం చేయించింది కిమ్స్ హాస్పిటల్ కర్నూలు. కర్నూలు జిల్లా కల్లూరు మండలం పెద్దిపాడు గ్రామానికి చెందిన పెద్ది పెద్దయ్య (59) ఈ నెల 5వ తేదీన బ్రెయిన్ డెడ్ అయిన మరణించారు. ఇంటి పెద్ద మరణించి పుట్టెడు దుఖంలో ఉన్నా.. వారు తీసుకున్న నిర?యం మరో ముగ్గురి జీవితాల్లో వెలుగులు నింపింది. ఏపీ జీవన్ ధాన్ ద్వారా కిడ్నీలు, లివర్ దానం చేశారు. కాగా గణతంత్ర దినోత్సవం నాడు అవయవ దాత కుటుంబానికి అరుదైన గౌరవాన్ని ఇచ్చింది కిమ్స్ హాస్పిటల్. ఈ



సందర్భంగా హాస్పిటల్ సీఓఓ డా. సునీల్ సేపురి మాట్లాడుతూ.. పెద్ది పెద్దయ్య భార్య కాంతమ్మ దినసరి కూలీ, ఇటీవల ఆమె భర్త బ్రెయిన్ డెడ్ అయి మరణించారు. జీవన్ ధాన్ ఆధ్వర్యంలో కిడ్నీలు, లివర్ దానం చేశారు. అవయవ దాత కుటుంబానికి గౌరవం అందించేలా కిమ్స్ హాస్పిటల్ లో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కాంతమ్మ గారితో జెండా వందనం చేయించామని అన్నారు. అవయవదానం పై ప్రజల్లో మరింత అవగాహన రావాలన్నారు.



# బాల అకాడమీ రవీంద్ర విద్యా సంస్థలలో 76వ గణతంత్ర ఉత్సవాలు





నంద్యాల . జనవరి 26 . పల్లె వెలుగు

నంద్యాల పట్టణంలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో ఆదివారము 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ వారు మల్టిపుల్ వైస్ ప్రెసిడెంట్ పోలిశెట్టి బాల వీరయ్య , రీజినల్ చైర్ పర్సన్ ఆర్. సి. నాగ శైలజ , జోనల్ చైర్ పర్సన్ లక్ష్మీ , ప్రెసిడెంట్ పుష్పలత , సెక్రటరీ ప్రసన్న , ట్రెజరర్ స్వర?లత ,మెంబర్ గౌరీ తదితరులు పాల్గొన్నారు .ముందుగా 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్,ప్రిన్సిపల్ మాధవీలత దేశనాయకుల చిత్రపటాలకు పూలమాలలను వేసి మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు. కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ,ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ ఈ రోజున మనము రాజ్యాంగాన్ని తయారుచేసుకొని మన పరిపాలనను మనము ప్రారంభించిన రోజు అని కావున విద్యార్థులందరూ మన రాజ్యాంగాన్ని గౌరవించి పాటించి మంచి పౌరులుగా ఎదగాలని గణతంత్ర దినోత్సవం మరియు మన రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని గురించి పౌరులుగా మన బాధ్యతలను గురించి పిల్లలకు అర్థమయ్యేలా తెలియజేశారు. వాసవి సేవా సంస్థ మల్టిపుల్ వైస్ ప్రెసిడెంట్ పోలిశెట్టి బాల వీరయ్య మాట్లాడుతూ మనదేశంలో ఒకప్పుడు ఎలాంటి కొరత ఉండేది కాదు ఆంగ్లేయుల పాలన వలన మన దేశ అభివృద్ధి కొంత కుంటుపడినది అయితే ఇప్పుడు మన దేశము అభివృద్ధిలో చాలా ముందుకు వెళుతున్నదని తెలియజేశారు వాసవి క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ ఆర్.సి. నాగ శైలజ మాట్లాడుతూ ఈరోజు మనమందరము గర్వించదగిన దినము అని ఆంగ్లేయుల పాలన నుండి మనము విడుదలను పొంది మనము మనమే పరిపాలించుకోవడం ప్రారంభమైన రోజు అని తెలియజేశారు. పాఠశాల చిన్నారులు దేశ నాయకుల వేషధారణలతో వచ్చి అందర్నీ అబ్బురపరిచారు మరియు గణతంత్ర దినము యొక్క ప్రాముఖ్యతను గురించి అనేక ఉపన్యాసాలు ఇచ్చారు. కార్యక్రమము అనంతరము వివిధ పోటీలలో ప్రతిభను కనబరిచిన పాఠశాల విద్యార్థులకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు బహుమతులను అందజేయడం జరిగినది. వాసవి క్లబ్ వారికి పాఠశాల యాజమాన్యం వారు సన్మానం చేయడం జరిగింది. వాసవి వాసవి క్లబ్ వారు కూడా కరెస్పాండెంట్ రవీంద్రనాథ్ ని ప్రిన్సిపల్ మాధవీ లత ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి.రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీలత వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.






## గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమాచార శాఖ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు



భీమవరం: చీఫ్ బ్యూరో జనవరి 26, పల్లె వెలుగు గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి చేతుల మీదుగా జిల్లా సమాచార శాఖ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు ఆదివారం జిల్లా కలెక్టరేటు మైదానంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి , జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి చేతులు మీదుగా ఉద్యోగ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందులకు గాను జిల్లా సమాచార శాఖ ఉద్యోగులు సీనియర్ అసిస్టెంట్ కెటిఎంకెఎన్ సత్యనారాయణ రాజు. టెక్నికల్ సబార్డినేటు పి.వీరభద్రం ప్రశంశా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా డి పి ఆర్ ఓ టీ.నాగేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది వీరుఇరువురికి అభినందనలు తెలిపారు.

### .సమాచారశాఖ సిబ్బందికి ఉత్తమ ప్రశంసా పత్రములు



ఏలూరు చీఫ్ బ్యూరో జనవరి: 26 పల్లె వెలుగు విధులలో ఉత్తమ సేవలందించిన సమాచార శాఖ సిబ్బందికి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రశంసా పత్రాలు అందించారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఆదివారం జిల్లా సమాచార. పౌర సంబంధాల శాఖ ఏలూరు కార్యాలయంలో ఆడియో విజువల్ సూపెర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్. రాంబాబు, , టెక్నికల్ సభార్డినేట్ ఎస్. గంగాధర్, ఫోటోగ్రాఫర్ పి . సాగర్ లు ఉత్తమ సేవలకు గాను జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. సిహెచ్. రాంబాబు, ,ఎస్. గంగాధర్, పి . సాగర్ లను కార్యాలయ సిబ్బంది అభినందించారు.

## భారత రాజ్యాంగ మే భారతీయుల ఆధునిక ధర్మ శాస్త్రం

-ఆకుమ ల్ల రహీమ్



నంద్యాల బ్యూరో. జనవరి 26 . పల్లె వెలుగు 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షురాలు ప్రసన్న కుమారి అధ్యక్షతన జిల్లా కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమాల్ల రహీమ్ హాజరై జాతీయ జెండా ఆవిష్కరణ చేసి భారతీయులందరికీ 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.1950 జనవరి నెల 26 తేదీ న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు అందుకే ప్రతి సంవత్సరం జనవరి నెల 26 వ తేదీ గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీ. దేశవ్యాప్తంగా రాజ్యాంగము పూర్తి స్థాయిలో అమలు జరిపించుకునే విధముగా ప్రజలు చైతన్య వంతులు కావాలని కోరారు. భారత రాజ్యాంగ మే భారతీయుల ఆధునిక ధర్మ శాస్త్రం ప్రజలందరూ రాజ్యాంగం గురించి కనీస అవగాహన కల్గి ఉండాలి అని తెలిపారు.ప్రతి ఇంటిలో ఏవిధముగా అయితే తమ తమ మత గ్రంథాలు ఉంటాయో అదేవిధముగా ప్రతి ఇంటిలో భారత రాజ్యాంగ గ్రంథం ఉండాలని కోరారు.రాజ్యాంగాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాల్సినది పాలకులు ,కానీ అమలు చెపించుకోవాల్సిన భాధ్యత మాత్రం ప్రజలమైన మన అందరి పైన ఉన్నది.కావున ప్రజలందరూ రాజ్యాంగం గురించి కనీస అవగాహన కల్పించుకోవాలని కోరారు. రాజ్యాంగం ఎంత గొప్పదైన అమలు చేసే స్థానములో మంచి వారు ఉంటే మంచి ఫలాలు ఇస్తాది,అమలు చేసే స్థానములో చెడ్డవారు ఉంటే రాజ్యాంగ ఫలాలు అందవు కావున మంచి పాలకులను ఎన్నుకొనే భాధ్యత ఓటు ద్వారా ప్రజలకు రాజ్యాంగం కల్పించింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రహీమ్,జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ప్రసన్న కుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్య నారాయణ, జిల్లా కోశాధికారి రహంతుల్లా,మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి సౌజన్య ,ప్రధాన కార్యదర్శి రమణమ్మ,కోశాధికారి నీలిమ,పట్టణ ఉపాధ్యక్షుడు నబీ రసూల్,చంద్ర పాల్, సంజీవ రాజు,కార్యదర్శి మౌలాలి,తిరుమలేశా,హసిం భాష, సభ్యులు నాగ రాముడు,సుబ్బయ్య, సాంస ృతిక విభాగం కన్వీనర్ శివ రామీ రెడ్డి, కళావతి,అబ్దుల్ మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాల పై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కండి

### -రైతు కార్మిక సంఘాల నేతల పిలుపు

నంద్యాల ప్రతినిధి. జనవరి 26 .పల్లె వెలుగు ):కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను, కేంద్ర ప్రభుత్వ కార్పోరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకించాలని,కేంద్ర ప్రభుత్వం నూతనంగా జారీచేసిన వ్యవసాయ మార్కెట్ల జాతీయ విధాన చట్టం ప్రకారం మొత్తం విధానాలను వ్యవసాయాధారిత పరిశ్రమాధిపతులు, ఎగుమతి దిగుమతి దారులు, విదేశీ వ్యాపారులు రైతులు పంటలను స్వేఛగా కొనుగోలు చేయడం, నిల్వ చేసుకోవడం, ఎగుమతి చేసుకోవడానికి అనుకూలంగా మార్పులు చేసిందని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి అన్నారు.లి ఈ కార్యక్రమాన్ని నూనెపల్లె ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి ట్రాక్టర్లు,బైకు లతో భారీ ర్యాలీ మున్సిపల్ కార్యాల యం సర్కిల్ వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాజశేఖర్ అధ్యక్షత వహించగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి రమేష్ కుమార్, సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. యేసు రత్నం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ నాయక్, సీఐటీయూ జిల్లా కార్యదర్శులు వెన్న బాల వెంకట్, దర్శనం లక్ష్మణ్, పి వెంకట లింగం సిఐటియు జిల్లా నాయకులు పి నరసింహ రత్నమయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు చౌడప్ప, రాంబాబు కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మార్క్, డివైఎఫ్ఐ నాయకులు శివ, సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.అనంతరం రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధరల విధానమే లేదు. వ్యాపారులు ఇష్టారాజ్యం అవుతుంది. ధరలు పడిపోయినప్పుడు రైతులను ఆదుకొనుటకు మార్కెట్ ఇంటర్వెన్షన్స్ స్కీములు ఇకపై ఉండవు. ప్రభుత్వాల కొనుగోళ్లు ఉండవు, ఆహార భద్రత చట్టానికి తావు లేదు, ఇప్పటికే ఉపాధి హామీ



పథకానికి తూట్లు పొడుస్తుంది. విద్యుత్ సవరణ చట్టాన్ని యధాతథంగా స్మార్ట్ మీటర్లు ఏర్పాటుకు పూనుకుంటుంది. నాలుగు లేబర్ కోడ్ల అమలుకు పూనుకుంటుంది. ఈ క్రింది సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ రాబోయే కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక రైతాంగ వ్యవసాయ కార్మిక కౌలు రైతుల ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలను మరింత ఉద ృతంగా చేస్తామని హెచ్చరించారు.

## కుబ్రా షాదీఖానా పునర్నిర్మాణాన్ని అడ్డుకోవాలని చూస్తున్న వైసిపి నాయకులు



### -కుట్రలను నంద్యాల ప్రజలే తిప్పికొడతారు

నంద్యాల ప్రతినిధి. జనవరి 26 .పల్లె వెలుగు ):నంద్యాలలో ఎన్నడూ లేని విధంగా కోటి రూపాయల నిధులను మంజూరు చేసి కుబ్రా షాదిఖాన పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసి సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు ఫరూక్ ని అభినందించకుండా అయన బురదజల్లే ప్రయత్నం చేస్తున్న ప్రతిపక్ష వైసీపీ పార్టీ నాయకులు.ముస్లిం మైనారిటీల సంక్షేమం జరుగుతుంటే ఓర్వలేక కోర్టు కేసులంటూ నిర్మాణ పనులను ఆపాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్న వైసీపీ నాయకులకు ముస్లిం సమాజం పై ఉన్న చిత్తశుద్ధి కనిపిస్తుంది.కుబ్రా మస్జిద్, షాదీఖానా కమిటీ సభ్యులు.నంద్యాల పట్టణంలో సాయిబాబా నగర్ నందు గల కుబ్రా షాదీఖానా ఆవరణలో కుబ్రా షాదీఖానా కమిటీ అధ్యక్షులు హాఫిజ్ అంజాద్ భాష గారి అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా హాఫిజ్ అంజాద్ భాష సిద్ధికి మాట్లాడుతూ నూనెపల్లె ముస్లిం సోదరుల కోసం 2002లో అప్పటి ఎమ్మెల్యే ఫరూక్ స్థల సేకరణ చేసి నిధులు కేటాయించి కుబ్రా షాది ఖానా నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. 2004 నుండి 2024 వరకు గత పాలకులు తమ పార్టీ అనుచరుల చేత కుబ్రా షాదీఖానాభివ ృద్ధికి సహకరించకపోగా 2019లో అప్పటి రాష్ట్ర మంత్రి ఫరూక్ షాదీఖానా అభివ ృద్ధి కొరకు 25లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు.గత వైసీపీ ఎమ్మెల్యే ఆ నిధులను దారిమళ్లించి ఎటువంటి అభివ ృద్ధి చేయ్యకుండా ముస్లిం సంక్షేమం ఉపయోగించుకోవాల్సిన షాది ఖానా ఆదాయంతో తమ జేబులు నింపుకొని ముస్లిం సమాజనికి ద్రోహం చేశారన్నారు. కుబ్రా షాధిఖానా పునర్నిర్మాణానికి కుబ్రా షాది ఖానా స్టేటస్ కో కి ఎటువంటి సంబంధం లేదన్నారు.అదే విధంగా కుబ్రా షాదీఖానా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత 20 ఏళ్లల్లో ఒక నూతన షాదిఖానా నిర్మించకపోగా ఉన్న షాదీఖానాలను అభివ ృద్ధి చేయ్యకుండా మంజూరైన నిధులను దారి మళ్లించిన వైసీపీ నాయకులు నేడు చంద్రన్న ప్రభుత్వం గెలిచిన ఆరు నెలల్లోనే రాష్ట్ర మంత్రివర్యులు ఫరూక్ రాష్ట్రంలోనే మొదటిసారిగా దాదాపు కోటి రూపాయల నిధులను మంజూరు చేసి కుబ్రా షాదిఖాన అభివ ృద్ధికి శంకుస్థాపన చేయడం జరిగింది.గత 20ఏళ్ళల్లో ఎప్పుడు జరగని విధంగా ఎవరైనా అభివ ృద్ధి చేస్తుంటే హర్షించాలే గాని ఇలా కోర్టు కేసులంటూ అసత్య వార్తలను అవాస్తవాలను ప్రచారం చేస్తూ అభివ ృద్ధిని అడ్డుకోవాలని వైసీపీ నాయకులు తమ అనుచరుల చేత తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇక్కడైనా తప్పుడు వార్తలు అవాస్తవాలను ప్రచారం చేయడం మానుకోవాలని



వైసిపి నాయకులను హెచ్చరించారు.ఇటువంటి నీచ రాజకీయాలు చేస్తున్నందుకే నంద్యాల ప్రజలు గత ఎన్నికల్లో చికోట్టిన వైసిపి నాయకులకు ఇంకా బుద్ధి రాకపోవడం బాధాకరమన్నారు. వైసీపీ నాయకులు ఎన్ని అడ్డంకులు స ృష్టించిన రాష్ట్ర మంత్రివర్యులు ఫరూక్ నాయకత్వంలో కచ్చితంగా కుబ్రా షాధికాన పునర్నిర్మాణం పూర్తి చేసి తీరుతామని కమిటీ సభ్యులు ముక్తకంఠంతో తెలిపారు.ఈ కార్యక్రమంలో నంద్యాల ముస్లిం జేయేసి నాయకులు మౌలాన అబ్దుల్ సలాం , అబ్దుల్ గఫార్ మరియు కుబ్రా షాదీ ఖానా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పరేడ్ మైదానంలో ఘనంగా నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు








## -అలరించిన సాంస్కృతిక నృత్యాలు, శకటాల ప్రదర్శన

**నంద్యాల ప్రతినిధి. జనవరి 26 . పల్లె వెలుగు** ఆదివారం ఉదయం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరేడ్ మైదానంలో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జాతీయ పతాకాన్ని ఎగురవేసి రాష్ట్రీయ సెల్యూట్ చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణాతో కలిసి మైదానంలో పెరేడ్ ను పరిశీలించారు. ఈ సందరరేగా పెరేడ్ మైదానంలో వివిధ ప్లాటూన్లు మార్చ్ ఫాస్ట్ నిర్వహించాయి. ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, జాయింట్ కలెక్టర్ సి. విషు? చరణ్, మార్కొడే్ డైరెక్టర్ తులసిరెడ్డి, అన్ని శాఖల జిల్లాధికారులు, ఉద్యోగులు, పోలీసులు, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు తదితరులు వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లాభివ ృద్ధిపై గణతంత్ర సందేశమిస్తూ నంద్యాల జిల్లాలో జరిగిన స్వాతంత్ర్య ఉద్యమానికి ఘనచరిత్ర కలిగివుందన్నారు. ఈ ప్రాంతంలో రేనాటి సూర్యచంద్రులుగా ఖ్యాతి గడించి స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలర్పించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని, కఠినమైన కరువులో ఈ ప్రాంత ప్రజలను ఆదుకున్న అన్నదాత బుడ్డా వెంగళరెడ్డిని మనం స్మరించుకోవాలన్నారు.ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా 2024 జూన్ మాసం నుండి ఇప్పటివరకు ప్రజల నుండి వచ్చిన 8 వేల 216 అర్జీలలో 7 వేల106 సమస్యలను నాణ్యతగా పరిష్కరించామన్నారు. జిల్లా వ్యాప్తంగా 489 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి 3 వేల 633 విజ్ఞప్తులను రైతుల నుండి స్వీకరించి ఇప్పటివరకు 1483 అర్జీలను పరిష్కరించామని కలెక్టర్ వివరించారు.

గత 12 సంవత్సరాల నుండి నిషిద్ధ జాబితాలో వున్న వివాదాస్పద భూములను పరిష్కరించి 547 మంది భూభాదితులకు చెందిన 96.66 ఎకరాల భూములను పంపిణీ చేశామన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాల్టీల్లో ఆరు అన్నా క్యాంటీన్లను ప్రారంభించి 5 రూపాయలకే రుచికరమైన ఆహార పదార్థాలను అందిస్తున్నామన్నారు. రైతులందరూ ప్రక ృతి వ్యవసాయాన్ని అనుసరించాలన్నారు. 2024 రబీసీజన్ లో 1 లక్ష 75 వేల హెక్టార్ల సాధారణ పంటల సాగు విస్తీరా?నికి గాను ఇప్పటివరకు 1 లక్ష 39 వేల హెక్టార్లలో రైతన్నలు వివిధ పంటలను సాగుచేశారన్నారు. ఈ రబీలో పంట రుణాల కింద 2 వేల 200 కోట్ల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 81 వేల 600 మంది రైతులకు 1500 కోట్ల రూపాయల పంట రుణాలను బ్యాంకుల ద్వారా అందించడం జరిగిందన్నారు. వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీని తీసుకొచ్చి జిల్లాలో 40 డ్రోన్ లను 50 శాతం సబ్సిడీపై రైతులకు అందజేసామని కలెక్టర్ వివరించారు. 400 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగుతో పాటు నూతనపంటలైన డ్రాగన్ ఫ్రూట్, నేరేడు, ఉసిరి, అంజూర, జామ, అరటి నూతన వంగడాలను ప్రోత్సహించి పంటల విస్తీరా?న్ని పెంచేందుకు రైతులను ప్రోత్సహిస్తున్నామన్నారు.జల వనరుల రాజధాని అయిన శ్రీశైలం ప్రాజెక్టు నుండి సాగునీటి కాలువల ద్వారా గత ఖరీఫ్ లో 5 లక్షల 30 వేల ఎకరాలకు సాగునీటిని అందించామన్నారు. ఈ రబీలో తెలుగు గంగ ప్రధాన కాలువ ద్వారా 84 వేల ఎకరాలు, ఎస్సార్బీసీ ద్వారా లక్ష ఎకరాలు, కేసీ కెనాల్ కింద 90 వేల ఎకరాలు, సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 11 వేల 150 ఎకరాలు, చిన్ననీటి చెరువుల ద్వారా 7 వేల 113 ఎకరాల ఆరుతడి పంటలకు వారబంధీ పద్ధతిన మార్చి నెలాఖరు వరకు సాగునీటిని అందించనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎన్టీఆర్ భరోసా ఫించన్ పథకం కింద జిల్లాలో 2 లక్షల 16 వేల 111 మందికి 91 కోట్ల 82 లక్షల రూపాయలను పంపిణీ చేసామన్నారు. మినీ గోకులాలు పథకం క్రింద 850 పశువుల షెడ్లకు గాను 276 మినీ గోకులాల షెడ్లను పూర్తి చేశామన్నారు. 2024-25 సంవత్సరానికి జిల్లాలోని 1959 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోని ఒక లక్షా 52 వేల మంది విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను అందచేశామన్నారు. ఈ ఏడాది ఆర్ అండ్ బి శాఖ ద్వారా మిషన్ పాట్ హొూల్ ఫ్రీ కింద 10 కోట్ల రూపాయలతో 429 కిలోమీటర్ల రహదారుల్లో గుంతలు పూడ్చే కార్యక్రమం పూర్తి చేసామన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలలో జిల్లా వ్యాప్తంగా 86 కోట్ల రూపాయలతో 1026 సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించి ఇప్పటివరకు 72 కోట్ల రూపాయలతో 851 రహదారుల పనులు పూర్తిచేసామన్నారు. దీపం-2 పథకం కింద 24 లక్షల రూపాయల సబ్సిడీతో 3 లక్షల 2 వేల మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 101 సాక్షం అంగన్వాడి కేంద్రాల్లోని పిల్లల ఎదుగుదలకు 12 రకాల ఫ్రీ స్కూల్ మెటీరియల్ ను పంపిణీ చేసామన్నారు. జిల్లాలోని పుణ్యక్షేత్రాలన్నింటినీ 7 టూరిజం సర్క్యూట్లుగా విభజించి క్షేత్రాల ప్రాశస్త్యం, వాటి మధ్య దూరం తదితర వివరాలతో సైనేజ్ బోర్డులను ఏర్పాటు చేసామన్నారు. ?ప్రకాశం బ్యారేజీ నుండి శ్రీశైలం వరకు సీప్లేన్ డెమో విధానాన్ని ఇటీవలే రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ప్రారంభించారన్నారు. అటవీ హక్కుల గుర్తింపు చట్టం కింద 7913 ఎకరాలను 915 మంది లబ్ధిదారులకు పట్టాలు జారీ చేసామని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్యం ద్వారా అభివ ృద్ధి %--% పరిశుభ్రత ద్వారా ప్రగతి" అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర? ఆంధ్ర %--% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామన్నారు. ఇక పై ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వఛ్ ఆంధ్ర %--% స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు నందించాలన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు దేశభక్తిపై ప్రదర్శించిన సాంస్క ృతిక న ృత్యాలు అలరించాయి. సాంస్క ృతిక కార్యక్రమాలలో మొదటి బహుమతి శాంతినికేతన్, రెండవ బహుమతి జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ బోడెమ్మనూరు, మూడవ బహుమతి ఎల్కెఆర్ హైస్కూల్, శకటాలకు సంబంధించి మొదటి బహుమతి ఏపీఎంఐపీ, హార్టికల్చర్, రెండవ బహుమతి స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మూడో బహుమతి డిఆర్డిఏ, విద్యాశాఖ, ఎగ్జిబిషన్ స్టాళ్లకు సంబంధించి మొదటి బహుమతి హార్టికల్చర్, రెండవ బహుమతి స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మూడవ బహుమతి డిఆర్డిఏ, డ్వామా అధికారులకు కలెక్టర్ బహుమతులు అందజేశారు జిల్లా అభివ ృద్ధిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన పంచాయతీరాజ్, వ్యవసాయం, స్త్రీ శిశు సంక్షేమం, కలెక్టరేట్ రెవెన్యూ, వైద్య ఆరోగ్యం, గణాంక శాఖ, గ్రామ వార్డు సచివాలయాలు, టూరిజం శాఖలకు జిల్లా కలెక్టర్ రోలింగ్ షీల్డ్ లను అందజేశారు. సమాచార పౌర సంబంధాలు, స్త్రీ శిశు సంక్షేమం, ఉద్యాన శాఖ, వ్యవసాయం, డిఆర్డిఏ, డ్వామా, వైద్యం ఆరోగ్యం, తదితర శాఖల ప్రదర్శించిన ఎగ్జిబిషన్ స్టాళ్లను కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్లు సందర్శించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమాలు ముగిశాయి.









# ఆళ్లగడ్డ పట్టణంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 26 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని కోర్టు కాంప్లెక్స్ సముదాయంలో రిపబ్లిక్ డే వేడుకలలో ఆళ్లగడ్డ ఐదవ అదనపు జిల్లా జడ్జి మురళీక ృష? పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందరరేగా ఆయన కోర్టు సిబ్బందికి, న్యాయవాదులకు 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత రాజ్యాంగం అమలైన రోజుగా రిపబ్లిక్ డే ను జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెజిస్ట్రేట్ శైలజ, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు. అలాగే పట్టణం పోలీస్ స్టేషన్లో సీఐ చిరంజీవి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు ఎస్సై నగీనా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు రూరల్ పోలీస్ స్టేషన్లో గణతంత్ర వేడుకల్లో రూరల్ ఎస్సై హరిప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవం స్వీకరించారు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు లిపట్టణంలోని వైపిపిఎం ప్రభుత్వ హైస్కూల్లో అలాగే రుద్రవరంలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్య పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు లిజీవిత బీమా సంస్థ కార్యాలయంలో ఎల్ఐసి అధికారులు భీమా ఏజెంట్లు బీమా సంస్థ అధికారులు జాతీయ జెండాను ఎగుర వేసి జాతీయవందనం స్వీకరించారు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు













# రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు







**నంద్యాల ప్రతినిధి. జనవరి 26 . పల్లె వెలుగు** ):నంద్యాల రామక ృషా? డిగ్రీ కళాశాల నందు ఆదివారం నాడు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామక ృషా?రెడ్డి , కళాశాల ప్రిన్సిపల్ కె బి వి సుబ్బయ్య, కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి , కళాశాల ఎస్టేట్ మేనేజర్ ఏఎస్ ప్రగతి రెడ్డి , ఇంతియాజ్ అహ్మద్ మరియు కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని ఎన్ సి సి విద్యార్థులు కాంటిజెంట్ తో కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి .రామక ృషా?రెడ్డి చేత ఘనంగా మన మువ్వన్నెల జెండాని ఎగురవేయించి, అందరూ జెండాకు వందనం చేశారు. పేట్రియాడి క్ సాంగ్ పాడి గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు.కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామక ృషా?రెడ్డి మాట్లాడుతూ ఈ రోజున మనము 76వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం,ప్రతి ఒక్కరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. గణతంత్ర దినోత్సవం కేవలం వేడుకలకు మాత్రమే కాదు.. మన రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను గుర్తుచేస్తుంది. ఈ రోజున భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు. ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులతో సాధికారత కల్పిస్తుంది. ఇది మనమందరం గర్వించాల్సిన, గౌరవించవలసిన రోజు. దేశం శాంతి, సమానత్వం, న్యాయంతో అభివ ృద్ధి చెందుతూనే ఉంది.మన రాజ్యాంగాన్ని రూపొందించినప్పటి నుంచి దానిని స్వీకరించే వరకు భారతదేశం ప్రతి పౌరుడి స్వరానికి నిజంగా విలువనిచ్చే గణతంత్ర రాజ్యంగా అవతరించింది. భారతదేశం విభిన్న సంస్క ృతులు, భాషలు, మతాలు శాంతియుతంగా సహజీవనం చేసే అపారమైన వైవిధ్యభరితమైన భూమి. గణతంత్ర దినోత్సవం మనకు భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తు చేస్తుంది. ప్రతి పౌరుడు సామరస్యంతో జీవించడానికి మన రాజ్యాంగం పునాది వేసింది. 2027వ నాటికి మనకి గణతంత్ర దినోత్సవం వచ్చి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటాము అప్పటికి మన దేశం అత్యున్నత స్థాయిలో ఉండడానికి ఎన్నో విధాలుగా ఎన్నో మార్పులు,పనులు చేపడుతున్నారు.వాటికి మనందరి క ృషి కూడా ఎంతో అవసరం అని తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్ కె బి వి సుబ్బయ్య మాట్లాడుతూ ముందుగా అందరికీ 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ఈ భారతీయులందరూ కలిసి ఐకమత్యంగా జరుపుకునే ఒక గొప్ప పండుగ లాంటిది, 1949 నవంబర్ 26 నాటికి రాజ్యాంగం ఆమోదించారు, కాకపోతే అది 1950 జనవరి 26న అమల్లోకి తీసుకొని వచ్చారు ఆ రోజుకు గుర్తుగా ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నాము. రాజ్యాంగం అనేది మనం ఎలా ఉండాలి, మనకంటూ ఉన్న హక్కులను తెలియజేస్తుంది.గణతంత్ర దినోత్సవం భారతదేశం యొక్క గొప్ప ప్రజాస్వామ్య విలువలకు సంబంధించిన వేడుక. ఈ రోజు మనం ఈ చారిత్రాత్మక దినాన్ని జరుపుకుంటున్నప్పుడు.. ఈ వైవిధ్యాన్ని స్వీకరించి ఐక్యమైన, సంపన్నమైన భారతదేశం కోసం క ృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది. మన భారతదేశం ప్రపంచంలో అన్నింటికంటే విభిన్న మరియు గొప్పదైన దేశం ఎందుకంటే కేవలం మనదేశంలో మాత్రమే అన్ని రకాల వారు ఎటువంటి కుల,మత, పేద, ధనిక భేద వర్గాలు ఎటువంటివి లేకుండా సంతోషంగా జీవిస్తున్నారు, మన భారతదేశ అభివ ృద్ధి కోసం క ృషి చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉంది అని తెలిపారు. కళాశాలలో విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యకలాపాలని ఎంతో చక్కగా నిర్వహించారు, అలాగే ఎన్ సి సి విద్యార్థులు అమ్మాయిలు మరియు అబ్బాయిలు చాలా నైపుణ్యంతో పిరమిడ్స్ ని చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కళాశాలలో అమ్మాయిలకు మరియు అబ్బాయిలకు లగోరి, షటిల్ బ్యాడ్మింటన్, స్కిప్పింగ్, క్రికెట్, వాలీబాల్ వంటి ఆటల పోటీలను నిర్వహించారు, వీటిలో కళాశాల విద్యార్థులు కూడా ఎంతో చురుకుగా పాల్గొన్నారు, ఆటలు పోటీలలో విజయం సాధించిన వారికి కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి రామక ృషా?రెడ్డి , కళాశాల ప్రిన్సిపల్ కేబీవి సుబ్బయ్య , కళాశాల ఎస్టేట్ మేనేజర్ ప్రగతి రెడ్డి , కళాశాల డైరెక్టర్ హేమంత్ రెడ్డి బహుమతులు అందజేశారు.చివరగా ఈ కార్యక్రమాన్ని జాతీయ గేయం ఆలాపనతో ముగించారు మరియు విద్యార్థులకు మిఠాయిలు అందజేశారు.

## కృష్ణా నది యాజమాన్య బోర్డు కర్నూలులో ఏర్పాటు అయ్యేలా కృషి చేయాలి

### -మంత్రి ఫరూఖ్ కు విజ్ఞప్తి చేసిన రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు.

**నంద్యాల ప్రతినిధి. జనవరి 26 . పల్లె వెలుగు** ):క్రిషా?నది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు అయ్యేందుకు క ృషి చేస్తానని న్యాయ, మైనారిటీ వెలేూర్ శాఖామాత్యులు ఫరూఖ్ తెలిపారు.

శనివారం నంద్యాలలో మంత్రి ఫరూఖ్ ని రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు ఉప్పలపాటి బాలీశ్వరరెడ్డి ఆద్వర్యంలో శివరామపురం రవి, కొమ్మా శ్రీహరి ల బ ృందం ఫరూఖ్ కు కర్నూలులో ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందచేసారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూఖ్ మాట్లాడుతూ క్రిషా?నది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేసేదిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద ృష్టికి తీసుకెల్తానని సమితి నాయకులకు హామీ ఇచ్చారు.అంతకుముందు సమితి నాయకులు ఆవశ్యకతపై మంత్రికి వివరించారు. సాగునీటి రంగంలో అత్యంత వెనుకబడిన రాయల సీమ ప్రాంతం అభివ ృద్ధి చెందాలంటే క ృషా? నది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు అయ్యేలా కృషి చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యవర్గసభ్యులు న్యాయశాఖామాత్యులు ఫరూఖ్ కు విజ్ఞప్తి చేశారు.శ్రీశైలం రిజర్వాయర్ నిర్వహణను చట్టబద్దంగా చేపట్టకపోవడం వలన మరింత అధికంగా నష్టపోతున్నదనీ, ఈ నష్ట నివారణకు శ్రీశైలం ప్రాజెక్టు వున్న కర్నూలులో కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం వలన రాయలసీమ ప్రాంతం చట్టబద్ద హక్కులను పొందుతుందని ఆదిశగా ముఖ్యమంత్రి, జలవనరుల శాఖ మంత్రి మీద ఒత్తిడి తెచ్చి కార్యాలయం కర్నూలులోనే ఏర్పాటు చేసే దిశగా క ృషి చేయాలని మంత్రిని కోరారు.శ్రీశైలం రిజర్వాయర్ నుండి నాగార్జున సాగర్ ద్వారా క ృషా? డెల్టాకు విడుదల చేయాల్సిన 80 టి ఎం సి క ృషా? జలాలకు బదులుగా పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను క ృషా? డెల్టా పొందుతున్నది. దీనితో శ్రీశైలం రిజర్వాయర్ నుండి క ృషా? జలాలను క ృషా? డెల్టాకు విడుదల చెయ్యాల్సిన అవసరం లేదని వివరించారు.గోదావరి జలాల మళ్లింపుతో శ్రీశైలం రిజర్వాయర్ లో ఆదా అయిన క ృషా? జలాలు రాయలసీమ ప్రాజెక్టులకు వినియోగించాలనీ, ఈ అదా అయిన క ృషా? జలాలతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇతర సాగునీటి ప్రాజెక్టులకు ప్రధానంగా రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల మరియు తెలంగాణ రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులకు శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ అత్యంత కీలకంగా మారిందని తెలిపారు.రాయలసీమ భవిష్యత్తుకు ముడిపడిన ని కర్నూలులో ఏర్పాటు అయ్యేలా ముఖ్యమంత్రి ని ఒప్పించాలని వారు మంత్రి ఫరూఖ్ ని కోరారు.




మరోవైపు కర్నూలులో ఏర్పాటు సాధన కోసం రాయలసీమ సాగునీటి సాధన సమితి ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి పిలుపు మేరకు రాయలసీమ వ్యాప్తంగా ప్రజాప్రతినిధులకు మండల తహశిల్దార్లకు ఆయా మండల సమితి కార్యవర్గ సభ్యులు వినతిపత్రాలను ఇస్తూ ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే కార్యక్రమాలను చేపడుతున్నారు. ఏదిఏమైనా క్రిషా?నది యాజమాన్య బోర్డును కర్నూలులోనే ఏర్పాటు జరిగేలా రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఉద్యమ బాట చేపడుతున్నారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం చీప్ బ్యూరో జనవరి 26. పల్లె వెలుగు** లికుల, మతాలకు అతీతముగా జరుపుకునే అతిపెద్ద జాతీయ పండుగ గణతంత్ర దినోత్సవం అని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఆదివారం జిల్లా జాయింట్ కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాల యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, పూజ్యబా పూజీ, డాక్టరు బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. జాతీయ పతాకం ఆవిష్కరణలో పాల్గొన్న జిల్లా అధికారులకు చిన్నారు లకు ముందుగా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం విశిష్టతను తెలుపుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మనం అందరం భారతీయులమని, ప్రతి ఒక్కరిలోనూ భారతీయత అనేది ప్రవహిస్తున్నదని, కుల, మత భేదాలకు తావు లేదని, మనమందరం ఒక్కటే అన్నారు. దేశం కోసం ఎందరో త్యాగాలను చేశారని, వారి త్యాగాలను ఆదర్శంగా తీసుకుని విధి నిర్వహణలో ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు మారుమూల పల్లెల సైతం నిరుపేదలందరకు అందించి నప్పుడే, త్యాగ వీరులకు ఘన నివాళులు అర్పించిన వారతామని ఆయన అన్నారు. జీవితంలో మనము ఏమి సాధించాం, దేశానికి ఏమి చేయగలిగాం అని ఆలోచించుకుంటే ఇంకా ఎక్కువ సాధించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. గణతంత్ర దినోత్సవం అంటేనే భారత రాజ్యాంగం అని, విలువలను అవగాహన చేసుకునే రోజు అని అర్థము అన్నారు. ఎంతో మంది మహానుభావులు మూడు సంవత్సరాల పాటు ఆలోచించి భారత రాజ్యాంగమును వ్రాయటం జరిగిం దన్నారు. గడచిన 76 సంవత్సరాల్లో భారతదేశం ఎంతో అభివ ృద్ధిని గడించిందన్నారు. ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని కొనియాడుతున్నారంటే మన రాజ్యాంగం యొక్క గొప్పతనము అన్నారు. ప్రపం చంలో ఎన్నో రాజ్యాంగాలు ఉన్నప్పటికీ చెక్కు చెదర కుండా ఇప్పటికీ మన రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నారంటే మన రాజ్యాంగంలో ఉన్న విలువలే దీనికి కారణం అన్నారు. పబ్లిక్ సర్వీస్ లో ఉన్న అధికారులందరూ రాజ్యాంగంలో ఉన్న విలువలను గుర్తించుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంకు అనేకమంది ప్రజలు తమ పనులు నిమిత్తం వస్తూ ఉంటారని, వారి పనులను సక్రమంగా



నిర్వహించాలన్నారు. ఏదైనా పని కాకపోతే ఎందువల్ల చేయలేకపోయామో వివరించాలన్నారు. మనం చేసే ప్రతి పనికి మనస్సాక్షి అనేది ఉండాలని అప్పుడే మన దేశంలో పేదరికం, నిరక్షరాస్యతలను రూపుమాపగలు గాతామన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ టి.నాగేశ్వరరావు, డ్వామా పిడి డా.కెసి హెచ్ అప్పారావు, గ్రామ వార్డు సచివా లయం అధికారి వై. దోసి రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి బి.అరుణ శ్రీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

## కళారాధన,దివ్యాంగుల సంక్షేమ సంఘం, క్రీడా సమాఖ్య కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నంద్యాల ప్రతినిధి. జనవరి 26 . పల్లె వెలుగు** 76వ భారతదేశ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని, ఆదివారం కళారాధన, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం,ఐఎంఏ, లయన్స్ క్లబ్, క్రీడా సమాఖ్య కార్యాలయం వద్ద ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు,దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి క ృష? జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి క ృష? గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, దివ్యాంగుల సంక్షేమానికి, కళలను, కళాకారులను ప్రోత్సహించడానికి, క్రీడల అభివ ృద్ధికి, సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించడానికి అన్ని సంస్థలు తమ క ృషిని కొనసాగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం. పి. వి. రమణయ్య, ఉపాధ్యక్షులు ఫక్రుద్దీన్,నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటరావు, కార్యదర్శి చలపతి, నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, కళారాధన కార్యవర్గ సభ్యుడు శివరామిరెడ్డి, రామయ్య, సరేలే కార్యదర్శి ఆలా మధు, దివ్యాంగులు, కళారాధన సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నంద్యాల ప్రతినిధి. జనవరి 26 . పల్లె వెలుగు** 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.భారతదేశం లో గణ తంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా ప్రతి సంవత్సరం జనవరి 26న భారత గణతంత్ర దినోత్సవం గా ఘనంగా నిర్వహించుకుంటున్నాం1950 జనవరి 26 లో భారత ప్రభుత్వ చట్టాని కి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలన కు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగ సభలో1949 నవంబరు 26న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిరవేంచేందుకు 1950 జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర?యించారు. జనవరి 26 నే ఇందుకు చారిత్రికమైన కారణం ఉంది. 1930లో భారత జాతీయ కాంగ్రెస్ పూర? స్వరాజ్‌ని ఆ రోజే ప్రకటించుకుంది. అందుకు సంపూర? స్వరాజ్యమైన రాజ్యాంగం అమలు ఈ రోజున చేయాలని నిర?యించారు.భారతదేశానికి సంబంధించిన రాజ్యాంగం మనకు అందించిన మౌలిక హక్కులను కాపాడుకుంటూ. ప్రాథమిక విధులను నిర్వహిస్తూ దేశ అభివ ృద్ధికి క ృషి చేద్దాం. రాజ్యాంగ సూర్తి ప్రదాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన దేవుడిగా మనమందరము ప్రతి నిత్యము వారిని పూజించుకోవాలి ప్రధానమంత్రి మోడీ సవిధానాన్ని కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది ఈ రాజ్యాంగం వల్లనే ప్రధానమంత్రిని కాగలిగాను అని వారు మర్చిపోకూడదు.ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి ఊకొట్టు వాసు, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్ జిల్లా కోశాధికారి ఎస్ వై డి ప్రసాద్, మైనార్టీ సీనియర్ నాయకులు, చబోలి సలాం , అహ్మద్ హుస్సేన్, భాష తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.






## టిడిపి కార్యాలయంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**నందికొట్కూరు జనవరి 26 పల్లె వెలుగు** ఎమ్మెల్యే గిత్త జయసూర్య జన్మదిన వేడుకలను ఆదివారం పట్టణంలోని టిడిపి కార్యాలయం ముందు టిడిపి సీనియర్ నాయకులు మండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి టిడిపి నాయకులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేకును మండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి, కౌన్సిలర్స్ భాస్కర్ రెడ్డి, చిన్న రాజు,క్లస్టర్ ఇంచార్జెస్ లాయర్ జాకిర్ హుస్సేన్, మూర్తుజావాలి, ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు షకీల్ అహమ్మద్, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు ప్రభు కుమార్, టిడిపి నాయకులు నిమ్మకాయల మోహన్ ల తో కలిసి కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ తమ ఎమ్మెల్యే గిత్త జయసూర్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నిమ్మకాయల రాజు, 22వ వార్డు ఇంచార్జ్ కాటేపోగు వంశీ, పగిడాల టిడిపి మండల నాయకులు పగడం శేఖర్, టిడిపి నాయకులు గని భాష, మహిళ పట్టణ అధ్యక్షులు డాక్టర్ మీనాక్షి, తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**కొత్తపల్లి: జనవరి 26 పల్లె వెలుగు** 76 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎంపీడీఓ మేరి, ఎంపీపీ కుసుమలత, జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి, పోలీసు స్టేషన్లో ఎస్ఐ కేశవ, కేజీబీవీలో ప్రిన్సిపాల్" కృషా?బాయి, వైద్యశాలలో వైద్యాధికారులు దీపా నాగవేణి, మహమ్మద్ బేగ్లు త్రివర?పతాకాన్ని ఎగుర వేసి గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. వీటితోపాటు: సరస్వతి హైస్కూల్ నందు కరస్పాండెంట్ మల్లయ్య, రాజరాజేశ్వరి హైస్కూల్ నందు కరస్పాండెంట్ వాసుదేవరెడ్డి, ఎమ్మార్సీ భవనంనందు ఎంఈఓ - 2 ఇనాయతుల్లాలతో పాటు అన్ని గ్రామ సచివాలయాలలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచుల ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. గణతంత్రదినోత్సవంలో బాగంగా వక్తలు మాట్లాడుతూ 1949 నవంబరు 26న భారత రాజ్యాంగ సభలో రాజ్యాంగం ఆమోదం పొందగా 1950 జనవరి 26 న భారత ప్రభుత్వ చట్టానికి బదులుగా భారత రాజ్యాంగం అమలు కావడంతో గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్ని అనుసరించాలని కోరారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా రెప రెప లాడిన మువ్వన్నెల జెండా.

### అట్టహాసంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**బేతంచెర్ల జనవరి 26 పల్లె వెలుగు** బేతంచెర్ల పట్టణము మరియు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాల దగ్గర, మన త్రివర? పథకాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు అన్ని స్కూళ్లలో, కాలేజీలతో జాతీయ జెండాను ఆవిష్కరించారు.బేతంచెర్ల మండల తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, పోలీస్ స్టేషన్ నందు, ఆ ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, వారిసిబ్బంది,ఉదయాన్నే వారివారి కార్యాలయాల ప్రాంతాన్ని శు భ్రపరుచికొని, రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందన సమర్పణ గావించారు. అలాగే శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము నందు, ఉపకమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి ఎం.రామాంజనేయులు ఉదయం గం.8.45 నిలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమము నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థాన వేద పండితులు, అర్చకులు మరియు దేవస్థాన యావన్మంది సిబ్బంది హాజరైనారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటానికి కృషిచేసిన మహాత్ములందరినీ స్మరించుకున్నారు. జై భారత్ మాతాకీ జై - జైహింద్ అని నినాదాలు చేశారు.

## రాజ్యాంగ విలువలు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదీ - ఎమ్మెల్యే ఆరణి

### రాజ్యాంగం ద్వారా మానవీయ విలువలు పాటిద్దాం - మేయర్ డాక్టర్ శిరీష

### కలిసికట్టుగా పనిచేద్దాం - కమిషనర్ ఎన్.మౌర్య.



**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 26పల్లె వెలుగు**

భారత రాజ్యాంగ విలువలు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఆదివారం నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కమిషనర్ ఎన్.మౌర్య త్రివర? పతాకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ డాక్టర్ శిరీష, కార్పొరేటర్లు ఆంజనేయులు, నారాయణ, అన్నా అనిత, రేవతి, కుమారి, కో ఆప్షన్ మెంబర్ శ్రీదేవి లు పాల్గొని అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ముందుకు వెళ్ళుతున్నారని అన్నారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి అందరికీ విద్య కల్పనకు మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారని అన్నారు. తిరుపతి అభివృద్ధికి సిఎం, డిప్యూటీ సీఎం కట్టుబడి ఉన్నారని ఆయన పునరుద్ఘాటించారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును మనం గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఇందులో స్వేఛ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం తో పాటు మానవీయ విలువలను ప్రతి ఒక్కరు ఆచరించాలని అన్నారు. అందరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని అన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును అధికారులు అందరూ ప్రతి సంవత్సరం పండుగలా జరుపుకుంటున్నామని అన్నారు. రాజ్యాంగంలో చెప్పిన విధంగా ప్రతి అధికారి నడుచుకోవాలని అన్నారు. కింది స్థాయి నుండి ఉన్నతాధికారి వరకు అందరూ కలసి కట్టుగా పనిచేయాలని అన్నారు. రానున్న స్వఛ్ సర్వేక్షన్ లో సైతం సంఘటితంగా పనిచేసి తిరుపతి పేరును ఇనుమడింప చేయాలని అన్నారు. నగరపాలక సంస్థ లో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, డి.ఈ.లు, సూపరింటెండెంట్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో జాతీయ పతాకరణ ఎగురవేసిన జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్



**నంద్యాల ప్రతినిధి. జనవరి 26 .పల్లె వెలుగు** 76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉదయం కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ సి. విషు? చరణ్ పతాకావిష్కరణ చేసి, జాతీయ జెండాకు వందనం గావించిన తదనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యుత్తమమైన మన రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరు నిబద్ధత ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, కలెక్టరేట్ పరిపాలన అధికారి రవి, నాగభూషణం, అన్ని సెక్షన్ల సూపరింటెండెట్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు.



## నంద్యాల కలెక్టరేట్లో ప్రజా వినతుల స్వీకరణ

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి. జనవరి 26 . పల్లె వెలుగు** ఈ నెల 27వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 27వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## దేవస్థానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**శ్రీశైలం జనవరి 26 పల్లె వెలుగు** దేవస్థానంలో (26.01.2025) 76వ గణతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా దేవస్థాన పరిపాలనా కార్యాలయ భవనం ప్రాంగణంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముందుగా ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మహాగణపతిపూజ జరిపించబడింది. తరువాత జాతిపిత మహాత్మగాంధీ చిత్రపటానికి పుష్పమాలను అర్పించబడింది. అనంతరం దేవస్థానం రక్షణ సిబ్బంది మరియు దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, హోమ్ గార్డ్స్ సిబ్బంది పతాక వందనం చేశారు.ఆ తరువాత కార్యనిర్వహణాధికారి వారు శ్రీ ఎం. శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండావందనాన్ని చేశారు. అనంతరం జాతీయగీతం ఆలాపించబడింది. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు ప్రసంగిస్తూ గత సంవత్సరకాలములో దేవస్థానం సాధించిన ప్రగతిని వివరించారు. తమ ప్రసంగంలో వారు శ్రీశైలమహాక్షేత్ర అభివృద్ధికి దేవస్థానం పలు చర్యలు చేపట్టిందన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించడం, భక్తులకు సౌకర్యాలకల్పన, క్షేత్రాభివృద్ధికి అనే త్రిముఖ వ్యూహంతో దేవస్థానం ముందుకెళ్ళడం జరుగుతోందన్నారు. రోజురోజుకు క్షేత్రాన్ని దర్శించే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. భక్తుల రద్దీకనుగుణంగా ఆయా సదుపాయాలను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగంలో భాగంగా రూ.35 కోట్ల అంచనా వ్యయంతో 7 మెగావాట్ సోలార్ పవర్ ప్లాంటును నిర్మించాలని దేవస్థానం భావిస్తుందని, దీని ద్వారా రోజుకు సుమారు 31వేల యూనిట్లు దాకా విద్యుత్తును ఉత్పత్తి చేసే అవకాశం ఉందన్నారు. ఈ విద్యుత్పత్తి వలన సంవత్సరానికి రూ.7 కోట్ల దాకా విద్యుత్ చార్జీలు దేవస్థానానికి ఆదా అవుతుందన్నారు. అలాగే మంచినీటిసరఫరాలో భాగంగా మల్లమ్మకన్నీరు, హాటకేశ్వరం, ఫిల్టరెబెడ్ మొదలైన చోట్ల రూ.6.20 కోట్ల అంచనా వ్యయంతో మంచినీటి ట్యాంకులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అమ్మవారి ఆలయంలో ఉత్తర సాలుమండపాలను రూ.0.99 కోట్ల అంచనా వ్యయంతో. పునర్నిర్మించడం జరుగుతుందన్నారు. ఇటీవల పునర్నిర్మించబడిన పంచమఠాల చుట్టూ రూ. 0.86 కోట్ల అంచనా వ్యయంతో కంచె నిర్మాణాన్ని పూర్తి చేశామని పేర్కొన్నారు. అలాగే ఆలయప్రాంగణములో రూ. 70లక్షల వ్యయంతో అలంకార మండపాన్ని నూతనంగా నిర్మించడం జరిగిందన్నారు. అదేవిధంగా రూ. 60లక్షల వ్యయంతో దేవస్థానం ఆగమపాఠశాల అభివృద్ధి పనులను చేపట్టామని అన్నారు. గణేశసదనం ఎదురుగా మినీ కల్యాణకట్టను నిర్మిస్తున్నామన్నారు. దేవస్థానం స్వర?రథాన్ని భక్తులు వీక్షించేందుకు వీలుగా నూతనంగా రథం షెడ్డును నిర్మిస్తున్నామని, అలాగే దోర్నాలలోని మన దేవస్థాన సత్రములో కల్యాణమండపాన్ని నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ఒకవైపు అభివృద్ధి కార్యక్రమాలతోపాటు మరోవైపు శ్రీశైలక్షేత్రాన్ని మరింత ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకచర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. శ్రీశైలమహాక్షేత్రంలో పారిశుద్ధ్య నిర్వహణకు పలు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రోజువారి పారిశుద్ధ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తున్నామన్నారు. భక్తులకు ఆహ్లాదం కలిగే విధంగా శ్రీశైలక్షేత్రాన్నంతా నిరంతరం పరిశుభ్రంగా ఉండాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం జరిగిందన్నారు. ప్రాచీన కాలం నుంచి కూడా మన ఆలయాలు సాంస్కృతిక కేంద్రాలుగా విలసిల్లాయాని తెలుపుతూ ఆలయ సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అన్నివిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షులు, సిబ్బంది పాల్గోన్నారు.



## సబ్ ఇన్స్పెక్టర్ జగన్మోహన్ ఉత్తమ సేవకు పురస్కారం



**నంద్యాల ప్రతినిధి. జనవరి 26 . పల్లె వెలుగు** :నంద్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన 76వ రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా బండి ఆత్మకూరు మండల సబ్ ఇన్స్పెక్టర్ జగన్మోహన్ ఉత్తమ సేవ పురస్కారం అందుకున్నారు.మండలంలో ఆయన చేస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించి జిల్లా కలెక్టర్ రాజకుమారి ,, ఎస్పి అదిల్ రాజ్ సింగ్ రాణా చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని పొందారు.

## 63 క్వాటర్ మద్యం బాటిల్లు స్వాదీనం

**కొత్తపల్లి: జనవరి 26 పల్లె వెలుగు** అక్రమంగ మద్యం అమ్ముతుండగా 63 క్వాటర్ మద్యం బాటిల్లను స్వాదీనం చేసుకున్నట్లు ఆత్మకూరు ఎక్సైజ్ సీఐ కిశోర్ ఆదివారం తెలిపారు. కొత్తపల్లి మండల పరిధిలోని శివపురం గ్రామంలో 3 వ్యక్తులు అక్రమంగ మద్యం అమ్ముతున్నారు. రాబడిన సమాచారం మేరకు ఎక్సైజ్ ఎస్ఐలు జగదీష్, వీరస్వామిలు సిబ్బందితో కలసి దాడులు నిర్వహించారని తెలిపారు. ఈ దాడుల్లో ముగ్గురు వ్యక్తుల నుంచి 63 క్వాటర్ మద్యం బాటిల్లు స్వాదీనం చేసుకొని కేసునమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**ఆకట్టుకున్న జంతు, సాంస్కృతిక ప్రదర్శనలు**

**అభివృద్ధిని ప్రతిబింబించేలా శకటాలు, స్టాళ్లు**



భీమవరం: చీఫ్ బ్యూరో జనవరి 26,పల్లె వెలుగు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్స్ లో ఆదివారం ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. పెరేడ్ కమాండర్ ఆధ్వర్యంలో జిల్లా ఆర్మడ్ రిజర్వు, సివిల్ మెన్, ట్రాఫిక్ కాంటింజెంట్, ఎస్.టి.ఎఫ్ కాంటింజెంట్, విమెన్ కాంటింజెంట్, హోం గార్డ్స్ దళాలు గౌరవ వందనాన్ని సమర్పించారు. అనంతరం జిల్లా ప్రగతి పై సందేశాన్ని అందించారు. సాంస్కృతిక కార్యక్రమాల, శకటాల ప్రదర్శనను తిలకించి, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించారు. పలు శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, శాసనసభ్యులు మరియు రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, శాసన మండలి సభ్యులు బొర్రా గోపి మూర్తి, జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, జిల్లా ఏఎస్పి వి.భీమారావు, ఏపి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కునాదిరాజు మురళీ కృష?ంరాజు, కెఆర్ఆర్ సి డిప్యూటీ కలెక్టరు బి.శివనారాయణ రెడ్డి, ఆర్డీవోలు కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, దాసిరాజు, డిఎస్పీ లు ఆర్.జి. జయసూర్య, డా.జి.శ్రీ వేద, స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులు, స్వఛ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సందేశమిస్తూ భారతదేశ గణతంత్రం దేశంగా ఆవిర్భవించి 76వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 1950 జనవరి 26న ప్రజాస్వామ్యం గణతంత్ర రాజ్యాంగ ఆవిర్భవించడం వల్లే భారత ప్రజలందరూ సంపూర? స్వేఛ్ఛ, సమానత్వం, లౌకికత్వం, న్యాయాలను పూర్తిస్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందన్నారు. ప్రభుత్వం ద్వారా జిల్లాలో సంతృప్తి స్థాయిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. గణతంత్ర దినోత్సవ శుభ తరుణంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్, బేటీ బచావో బేటీ పడావో మన జిల్లాలో దిగ్విజయంగా నిర్వహించి, జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడానికి అహర్నిశలు కృషి చేస్తున్న, జిల్లా జాయింట్ కలెక్టరు, జిల్లా అధికారులు మరియు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షణకు అవిశ్రాంతంగా శ్రమిస్తున్న జిల్లా ఎస్పీ, పోలీస్ యంత్రాంగానికి ప్రత్యేక అభినం దనలు తెలిపారు. జిల్లా అభివృద్ధికి నిరంతరం తమ సహాయ సహకారాలను అందిస్తున్న ప్రజాప్రతి నిధులు, బ్యాంకర్లు, స్వఛ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు మరియు కృతజ్ఞతలు తెలిపారు. 76వ గణతంత్ర దినోత్సవ శుభ తరుణంలో జిల్లా, రాష్ట్ర, దేశ ప్రగతికి ప్రజలందరం పునరంకితం కావాలని జిల్లా కలెక్టర్ కోరారు

# దళిత జాతి అభ్యున్నతికి కృషి చేసే పోరాట యోధుడు మందకృష్ణ మాదిగ: ఎమ్మార్పీఎస్

**పద్మశ్రీ అవార్డు పట్ల సంబరాలు చేసుకున్న ఎమ్మార్పీఎస్ నేతలు.**



నందికొట్కూర్ జనవరి 26పల్లె వెలుగు దళిత జాతి అభ్యుదయము కోసం నిరంతరం ఉద్యమిస్తున్న ఉద్యమ పోరాటయోధుడు, ఎస్సీలలో సామాజిక న్యాయం కొరకై ఉద్యమించి విజయం సాధించిన ఉద్యమ కెరటం , కులమత వర్గాల కు అతీతంగా వికలాంగుల, వితంతు వృద్ధి పింఛన్ల పెంపు సాధనకై, ఆరోగ్యశ్రీ పథక సాధన ఉద్యమ నేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష? మాదిగ పోరాట స్ఫూర్తి కి దక్కిన గౌరవం పద్మశ్రీ అని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కె.వి రమణ మాదిగ పేర్కొన్నారు. ఆదివారం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పద్మశ్రీ అవార్డు గ్రహీతలలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారిలో ప్రజా వ్యవహారాల విభాగంలో దళిత అభ్యుదయ వాది మందకృష? మాదిగ కు పద్మశ్రీ అవార్డును కేటాయించడం పట్ల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, నందికొట్కూరు మండలం ఇంచార్జ్, కేవీ రమణ మాదిగ, జిల్లా నాయకులు విజ్జి మాదిగ, ప్రేమ్ రాజు, కౌన్సిలర్ చిన్న రాజు ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలువేసి నివాళులు అర్పించారు. అనంతరం కేజీ రహదారిపై బాణసంచా పేలుస్తూ స్వీట్లు పంచుకొని ఆనందోత్సవాల నడుమ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ నందికొట్కూరు మండల అధ్యక్షుడు బొల్లవరం నాగరాజు, ప్రచార కార్యదర్శి రాము, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బొల్లవరం రాముడు, ఏబీఎం పాలెం మహేష్, రాజేష్, నాగేంద్ర, శీను, నాగరాజు, రత్నం, బొల్లవరం జాన్ తదితరులు పాల్గొన్నారు.

# రబ్బాని కాంప్లెక్స్ నందు ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు.



నందికొట్కూరు జనవరి 26 ,పల్లె వెలుగు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య జన్మదిన వేడుక రబ్బానీ కాంప్లెక్స్ నందు ఆదివారం కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు మండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి, కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, లాయర్ జాకీర్ హుస్సేన్, ఎస్ఎండి జమీల్, ఈ ఎం సురేంద్ర లతో కలిసి కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ మెంబర్ స్వాములు, టీడీపీ నాయకులు నాగలూటీ చిన్న బాబు సాహెబ్ రమేష్,కాటేపోగు నాగసురేష్,మహిళ నాయకురాలు డాక్టర్ వనజ, డాక్టర్ మీనాక్షి టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వివిధ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు పిల్లలతో కలిసి నాటక ప్రదర్శన**

**ప్రత్యేక వేషధారణ లతో అలరించిన చిన్నారులు**

రుద్రవరం ప్రతినిధి జనవరి 26 ,పల్లె వెలుగు మండల కేంద్రంలో 76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం, రెవెన్యూ కార్యాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయం, పోలీస్ స్టేషన్, అటవీశాఖ కార్యాలయం, విద్యాశాఖాధికారి కార్యాలయం, గ్రామ సచివాలయాలలో, రైతు భరోసా కేంద్రాలలో, వెలుగు కార్యాలయంలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో త్రివర? పతాకం ఎగురవేశారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం లో తహసీల్దార్ మల్లికార్జునరావు రెవెన్యూ సిబ్బందితో, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మబ్బు బాల స్వామి, మండల ప్రజా పరిషత్ సిబ్బందితో, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ విజయ లక్ష్మి, ఈఓ సుబ్బారావు తమ సిబ్బందితో, అటవీశాఖ కార్యాలయంలో రెంజర్ శ్రీపతి నాయుడు తమ సిబ్బందితో, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, మరియు ఉపాధ్యాయుల ఆద్వర్యంలో, స్థానికి కన్యకా పరమేశ్వరీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు హెడ్మాస్టర్ సుబ్బరాయుడు మరియు ఉపాధ్యాయుల ఆద్వర్యంలో, కస్తూరిబా గురుకుల పాఠశాల యందు ప్రిన్సిపల్ లక్ష్మీదేవి మరియు ఉపాధ్యాయుల ఆద్వర్యంలో, చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు కరస్పాండెంట్ జబ్బర్, హెడ్మాస్టర్ ప్రసాద్, ఉపాధ్యాయుల ఆద్వర్యంలో త్రివర? పతాకం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల్లో అధికారులు మాట్లాడుతూ ఒక దేశపు రాజ్యాంగ అమలు ప్రారంభమైన రోజుని ఆదేశము గణతంత్ర దేశంగా ప్రకటించుకుని జరుపుకునే "జాతీయ పండుగ" దినం అనీ, భారతదేశంలో గణతంత్ర దినోత్సవము మన రాజ్యాంగం అమలులోకి వచ్చిన 1950 జనవరి 26 దినానికి గౌరవంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ రోజున బ్రిటీషు కాలంనాటి భారత ప్రభుత్వ చట్టం 1935 రద్దయి, భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా భారతదేశానికి 1947 ఆగస్టు 15 న స్వాతంత్ర్యము వచ్చింది. దేశానికి రాజ్యాంగము తయారు చేయటానికి రాజ్యాంగ పరిషత్ ఏర్పడింది. దీనికి అధ్యక్షుడుగా డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ ఎన్నికయ్యారు. 1947 ఆగస్టు 29 న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఛైర్మన్ గా రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఏర్పడిందని, రాజ్యాంగము తయారు చేయడానికి ఎంతోమంది మేధావులు ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించి ప్రజాస్వామ్య విధానంగా



రూపుదిద్దారు. అనేక సవరణల అనంతరము 1949 నవంబర్ 26 న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత రాజ్యాంగానికి 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలము పట్టింది. ప్రపంచములోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగముగా గుర్తించబడిందనీ గుర్తు చేశారు. అలా తయారైన రాజ్యాంగాన్ని 1950 జనవరి 26 నుంచి అమలుపరిచడంతో భారతదేశము సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యముగా రూపొందడంతో పరిణామ దశ పూర్తయింది. పలు పాఠశాలలలో విద్యార్థులు రకరకాల వేషధారణలతో నాటక ప్రదర్శన నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు పిల్లలతో కలిసి నాటక ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లింగం వెంకట రంగనాయకులు, ఆయా పాఠశాలల చైర్మన్లు, గ్రామ పెద్దలు గంగిశెట్టి మద్దిలేటయ్య, గంధం రాఘవరెడ్డి, పలువురు నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండాలు



జూపాడు బంగ్లా జనవరి 26 ,పల్లె వెలుగు మండలంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. రెవిన్యూ కార్యాలయంలో తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ జాతీయ జెండా ను ఎగరవేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డి.గోపిక ృష?, పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ. ఎస్. లక్ష్మీనారాయణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ గంగాధర్, వెలుగు ఆఫీస్ లో ఏపిఎం అంబమ్మ జాతీయ జెండా ఆవిష్కరించారు. జెడ్ పి హెచ్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రతి గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో డి. గోపిక ృష? మాట్లాడుతూ పరిపాలనా సౌలభ్యం కోసం ప్రజాస్వామ్య సార్వభౌమ సామ్యవాద లౌకిక వ్యవస్థను పునాదులుగా భారతరత్న డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఫలితంగానే 1950జనవరి 26 గణతంత్ర దేశంగా భారతదేశం అవతరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సువర?మ్మ, డిప్యూటీ తాసిల్దారు సత్యదేవ్, నాగన్న, ఆర్ఐ, రెవిన్యూ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, వెలుగు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చెంచు గిరిజనులకు వంట సామాగ్రి దుప్పట్లు బట్టలు పంపిణీ

శ్రీశైలం. జనవరి 26 .పల్లె వెలుగు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీశైలం బ్రాంచ్ వారి సహాయం ఎమ్మార్వో కేవీ శ్రీనివాసులు ఆదేశాలతో చెంచులకు వంట సామాగ్రి దుప్పట్లు బట్టలు శ్రీశైల బ్రాంచ్ చైర్మన్ నాగ శేషయ్య అందజేసారు.శ్రీశైలం శిఖరం వద్ద ఉన్న ఆదివాసి చెంచు గిరిజన గుడిసెలు సంక్రాంతి పండుగ తర్వాత అగ్నికి ఆహుతి అయ్యాయి .ఈ విషయాన్ని గమనించిన స్థానిక శ్రీశైలం ఎమ్మార్వో మరియు రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు అయిన కె.వి శ్రీనివాసులు ఈ విషయాన్ని శ్రీశైలం రెడ్ క్రాస్ బ్రాంచ్ చైర్మన్ నాగ శేషయ్య వారికి తెలియపరచారు.చెంచు గిరిజనులకు సాయం అందించడానికి జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల కి విషయం తెలియచేసి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియ అనుమతితో శ్రీశైలం బ్రాంచ్ కి తర్పలిన్ పట్టలను అలాగే రెడ్ క్రాస్ వారి కిచెన్ కిట్స్ అయిన వంట సామాగ్రి దుప్పట్లు బట్టలు పంపించడం జరిగింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా చెంచు గిరిజన కుటుంబాల వారికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీశైలం బ్రాంచ్ తరఫున రెండు చెంచు గిరిజన కుటుంబాలకు వారికి తాత్కాలిక నివాసం కొరకు కావాల్సిన టార్పలిన్ పట్టాలు కిచెన్ కిట్స్ అయిన వంట సామాగ్రి బట్టలు అలాగే దుప్పట్లను డిప్యూటీ ఎమ్మార్వో రమణయ్య మరియు ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి వీఆర్వోలు చేతుల మీదుగా భాధిత చెంచు కుటుంబాల వారికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో మరియు ఆర్ఐలు మాట్లాడుతూ ఈ చెంచు కుటుంబాల వారికి రెవెన్యూ డిపార్ట్మెంట్ తరఫున ఈ మధ్యనే ఆర్థిక సాయం కూడా అందించడం జరిగిందనీ తెలియ చేశారు. అలాగే ఎమ్మార్వో శ్రీనివాసులు ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ శ్రీశైలం బ్రాంచ్ వారు చెంచు గిరిజనులకు కావాల్సిన ఇంటి సామాగ్రి తాత్కాలి నివాసం కొరకు తార్పాలెం పట్టలు దుప్పట్లు పిల్లలకు నూతన వస్త్రాలు చెంచు గిరిజనులకు అందించి సహాయం చేయడం జరిగింది.రెడ్ క్రాస్ వారికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఆదివాసి గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆశీర్వాదం మాట్లాడుతూ రెడ్ క్రాస్ శ్రీశైలం బ్రాంచ్ అధ్యక్షులు నాగ శేషు చుట్టు పక్కల ఉన్న చెంచు గూడేలకు వెళ్లి చెంచులకు అవసరమైన వైద్య శిబిరాలు నిర్వహిస్తూ వారికి తాత్కాలిక నివాసం కొరకు కావలసిన తార్పాలిన్ పట్టలు అందజేస్తూ అలాగే వారికి అంబులెన్స్ తెప్పించి వైద్య సహాయం అందించి ఆదివాసి చెంచు గిరిజనులకు సహాయం చేస్తున్నారని కావున రెడ్ క్రాస్ సొసైటీ శ్రీశైలం బ్రాంచ్ చైర్మన్ నాగ శేషయ్యకు మరియు వారి సభ్యులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని తెలిపారు.అలాగే బిజెపి నాయకుడు సోమిశెట్టి మల్లికార్జున వారు మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా శ్రీశైలం బ్రాంచ్ వారు



శివరాత్రి ఉగాది పర్వదినాల్లో నల్లమల అటవీ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఉచితంగా మందులు టానికులు భక్తులకు చెంచు గిరిజనులకు అందజేస్తున్నారని అలా గిరిజన బిడ్డలకు అవసరమైన వైద్య సహాయం చేస్తున్నారని వారు చేస్తున్న సేవలకు విలువ కట్టలేమని తెలియజేశారు. అలాగే చెంచు గిరిజనులు కూడా కాళి బూడిద అయిపోయిన తమ ఇళ్లను చూపిస్తూ ప్రస్తుతం తాత్కాలిక నివాసం కొరకు కావాల్సిన సామాగ్రిని అందజేసినందుకు రెడ్ క్రాస్ వారికి ధన్యవాదాలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నాగ శేషయ్య సభ్యులు రవికుమార్, సోమిశెట్టి మల్లికార్జున, ఎస్ భాస్కర్ అలాగే ఆదివాసి గిరిజన సంక్షేమ సంఘం నాయకులు ఆశీర్వాదం అలాగే రెవెన్యూ సిబ్బంది డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్ యుగంధర్ రెడ్డి వీఆర్వో వెంకటరమణ నాగచంద్రుడు బాలకృష? మొదలైన వారు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ప్యాపిలి, జనవరి 26.పల్లె వెలుగు : గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం లోని కార్యాలయాలు ,మండల పరిధిలోని గ్రామాలలోని పాఠశాలలు , సచివాలయాలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలు వద్ద ఆయా ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారుల ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం,పోలీస్ స్టేషన్ లలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశస్వాతంత్రం కోసం ఎందరో మహానుభావులు ప్రాణత్యాగం చేసి ఈ దేశానికి స్వాతంత్రం తీసుకొని రావడం జరిగిందని కొనియాడారు. మహనీయుల సేవలు మరువకూడదని,వారి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు.అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# రుసుము చెల్లిస్తేనే.... రుద్ర కోటేశ్వర లయానికి అనుమతి,

**శివ స్వాముల నుంచి రుసుము వసూలు చేస్తున్న ఆడివిశాఖ అధికారులు,**

**అటవీ శాఖ ఆంక్షలు పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న శివ స్వాములు,**

**ఆత్మకూరు జనవరి 26 పల్లె వెలుగు** నల్లమల అడవి ప్రాంతంలో వెలసిన రుద్రాణి సమేత రుద్ర కోటేశ్వర ఆలయాన్ని చేరుకొని స్వామివార్లను దర్శించుకోవాలంటే రుసుము చెల్లాల్సిందేనానని అటవీ శాఖ అధికారులు ఆంక్షలు విధించారు, శివమాల దర్శించుకుని కోటి ఆశలతో రుద్రకోటీశ్వరుని దర్శించుకోవాలంటే రుసుము చెల్లించక తప్పడం లేదు, రుసుము వసూళ్లకు సంబంధించి ఎలాంటి ప్రకటన లేదు, ఎలాంటి బోర్డు లేదు, కానీ రుద్ర కోటేశ్వర క్షేత్రాన్ని వెళ్లే భక్తుల నుంచి వాహనాల రుసుములు వసూలు చేస్తున్నారు, ఇదేమని అడిగితే ఇది అంతే తప్పనిసరి రుసుము చెల్లిస్తేనే ఆలయానికి వెళ్లేందుకు అనుమతిస్తామంటూ ముక్కు పిండి రూ, 300, వసూలు చేస్తున్నారు, శివరాత్రి దగ్గర పడుతుండడంతో శివమాల ధరించిన కొందరు భక్తులు శివుడు కొలువైన పలు క్షేత్రాలను దర్శించి ప్రత్యేక పూజలు చేసుకునేందుకు వెళ్తారు, ఇతర క్షేత్రాల సంగతేమో కానీ ఆత్మకూరు మండలం నల్లకాలువ సమీప అడవి ప్రాంతంలో వెలసిన రుద్ర కోటీశ్వర క్షేత్రానికి వెళ్లే భక్తుల నుంచి మాత్రం అడవి అధికారులు రుసుము వసూలు చేస్తున్నారు, ఆదివారం నందికొట్కూరు ప్రాంతానికి చెందిన కొందరు శివసాములు రుద్ర కోటీశ్వర క్షేత్రానికి వెళుతుంటే అడవి శాఖ అధికారులు అడ్డుకొని వాహనానికి,రూ, 300, చెల్లించాల్సిందేనని అడ్డగించడంతో అధికారులతో వాగ్వాదానికి దిగారు, ఎప్పుడు రుసుము






లేదు ఇప్పుడు ఎందుకు ఆలయానికి సంబంధించిన పేరు కూడా రసీదులో లేదు కదా, అని శివ స్వాముల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని శివ స్వాములు కోరుతున్నారు,

## విద్యార్థులకు మహానంది ఎస్సై ఎన్.రామ్మోహన్ రెడ్డి చేయూత




**మహానంది జనవరి 26 పల్లె వెలుగు** ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని,లక్ష్య సాధనతో కష్టపడి చదివితేనే విజయం సాధించవచ్చునని మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.మహానంది%ఎ%లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 140 గ్లాసులు, ప్లేట్లు అందజేసి చేయూతనిచ్చారు.ఈ సందర్రేగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థి దశ నుంచే ఉన్నత విలువలతో కష్టపడి మంచి స్థాయికి ఎదగాలన్నారు.భవిష్యత్తుకు ఆసరాగా నిలిచి ప్రతిభావంతులుగా నిలవాలని తెలిపారు.విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా, ద ృఢ సంకల్పంతో వాటిని అధిగమించి,ఆసక్తి ఉన్న రంగాలలో ముందుకు సాగడం ద్వారా,మంచి ప్రతిభావంతులు కావచ్చని అన్నారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ అంబమ్మ,ఉపాధ్యాయులు,ఎస్సై ని ఘనంగా సన్మానించారు.

## యువకుడి ఆచూకీ లభ్యం,

**సీఐ రాముకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు,**




**ఆత్మకూరు జనవరి 26 పల్లె వెలుగు** సూసైడ్ లేక రాసి రెండు రోజుల క్రితం కనిపించకుండా పోయిన నిరంజన్ వలి అనే యువకుడి ఆచూకీని ఎట్టకేలకు పోలీసులు తెలుసుకున్నారు, అప్పుల బాధతో సూసైడ్ లేక నిరంజన్ ఇంటి నుంచి వెళ్లిపోవడంతో తండ్రి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు, ఎత్తుకేలకు యువకుడి ఆచూకీ తెలుసుకున్నారు, విజయవాడ ఏలూరు రోడ్డు లోని కొత్త ఆసుపత్రి వద్ద అపస్మారక స్థితిలో పడి ఉండటం చూసి విజయవాడ పోలీసులు ఆసుపత్రిలో చేర్పించి వైద్య చికిత్సలు చేయించినట్లు సిఐ రాము తెలిపారు, నిరంజన్ విజయవాడలో క్షేమంగా ఉన్నాడని వారి తల్లిదండ్రులకు తెలియజేసి వారి విజయవాడకు పంపడం జరిగింది, ఎంతో కష్టపడి యువకుడి ఆచూకీ తెలుసుకున్న డీఎస్పీ రామంజి నాయక్,సీఐ రాముతో పాటు పోలీసులకు కుటుంబ సభ్యులు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు,

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**భారత రాజ్యాంగం గొప్ప రాజ్యాంగం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**

**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 26 పల్లె వెలుగు** భారతదేశ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం మున్సిపాలిటీ ఆవరణలో కమిషనర్బీ కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హాజరయ్యారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ గాంధీ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం గణతంత్ర వేడుకలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలవడానికి కారణం దేశ సార్వభౌమాధికార, సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక రాజ్యాంగ వెలుగుందడానికి ప్రధాన కారణం ద ృఢమైన రాజ్యాంగమేనన్నారు. నేడు భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన దినమని, దేశంలోనే పౌరులకు స్వేఛ ేసమానత్వం హక్కుల కల్పించి గొప్ప ఘనమైన రాజ్యాంగం భారత రాజ్యాంగం అని ఆమె కొనియాడారు . అంతకుముందు మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు మున్సిపల్ కమిషనర్ సిబ్బంది కార్మికులు తదితరులు ఘన స్వాగతం పలికారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నాయుబ్ రసూల్ కౌన్సిలర్స్ హుస్సేన్ భాష పడకండ్ల సుధాకర్ రెడ్డి చింతకుంట్ల జాఫర్ రెడ్డి ఇతర మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు బాలస్వామి,



సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు. లిఎమ్మెల్యే భూమా అఖిలప్రియను కలిసిన చిన్నారులు" గణతంత్ర దినోత్సవం సందర్రేగా పలువురు చిన్నారులు వివిధ వేషధారణలతో వెళ్లి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నివాసంలో ఆమెను కలిసి గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు ,చిన్నారుల వారి ముద్దు ముద్దు మాటలతో ఎమ్మెల్యేతో సంభాషించారు గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే వారి మాటలకు మంత్రముగ్ధులై చిన్నారులందరినీ ప్రేమ అనురాగాలతో దీవించారు.

## ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల ధన,మాన,ప్రాణ త్యాగాల సమాహారమే ఈ గణతంత్ర దినోత్సవం

**-స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల సూర్తీతో విద్యార్థులు ముందుకు వెళ్లాలిలి**

**-క్రీడల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేత**



**నంద్యాల ప్రతినిధి. జనవరి 26 . పల్లె వెలుగు** :నంద్యాల :- భారతదేశానికి రాజ్యాంగం జనవరి 26న అమల్లోకి వచ్చిన రోజుగా గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామని ఎన్ఎండీ ఫయాజ్ తెలిపారు .నంద్యాలలోని స్థానిక ఫరూక్ నగర్ లో ఉన్న ఉస్మానియా ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు , ది కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ , భీమవరం రోడ్డులో ఉన్న అల్వార్ ఖాన్ ఈద్గా నందు జరిగిన 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని త్రివర? పతాకం ఎగరవేశారు. గణతంత్ర దినోత్సవం భారతదేశంలోని ప్రతి పౌరుడి స్వరానికి నిజంగా విలువనిచ్చే గణతంత్ర రాజ్యంగా అవతరించింది. దేశం శాంతి, సమానత్వం, న్యాయంతో అభివ ృద్ధి చెందుతూనే ఉందన్నారు. విభిన్న సంస్క ృతులు, భాషలు, మతాలు శాంతియుతంగా సహజీవనం చేసే అపారమైన వైవిధ్యభరితమైన భూమి. గణతంత్ర దినోత్సవం మనకు భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తు చేస్తుందన్నారు. మహాత్మా గాంధీ , సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, లాంటి ఎందరో మహనీయుల త్యాగల ఫలితంగా స్వాతంత్ర్య వచ్చిందని ఈ తరం విద్యార్థులు, యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా జాతీయ జెండాను ఎగురవేశారు. క్రీడల్లో విజేతలైన వారికి ఎన్ఎండి ఫిరోజ్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు చేతులమితగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు , కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు




## ప్రశంస పత్రం అందుకున్న ఆత్మకురు డిఎస్పి,సీఐ,

**ఆత్మకూరు జనవరి 26 పల్లె వెలుగు** విధుల్లో అంకితభావం నిబద్ధతో విధులు నిర్వహించి ఉత్తమ సేవలందించిన అధికారులకు జిల్లా ఉన్నతాధికారులు గణతంత్ర దినోత్సవం నాడు ప్రశంస పత్రాలు ఇచ్చి సత్కరిస్తారు, ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవలందించిన ఆత్మకు డిఎస్పి రామంజి నాయక్, సీఐ రాములను, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా, ఎస్పీ ఆదిరాజ్ సింగ్ లు ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు, విధులు చేపట్టిన తక్కువ సమయంలోనే ఆత్మకూర్ ప్రాంతంలో వారు అందించిన సేవలు అభినందనీయమని విధుల పట్ల అంకిత భావంతో రాజులేని సేవలతో ఆత్మకు ప్రాంతంలో వారు అందించిన సేవలు అభినందనీయమని శాంతి భద్రతలకు భంగం



వాటిల్లకుండా నేరాలను తగ్గిస్తూ ప్రజలకు రక్షణ కల్పించడంలో వారికి వారే సాటి అంటూ జిల్లా అధికారులు ప్రశంస పత్రాలతో సత్కరించారు, దీంతో ఆత్మకూరు డివిజన్ లోని పోలీస్ అధికారులు పోలీసులు సిబ్బంది అర్సవ్యక్తం చేస్తూ డిఎస్పి సీఐలను ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు,



## మహానంది మండలంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



**మహానంది జనవరి 26 పల్లె వెలుగు**

మహానంది మండలంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు.మండలం లోని ప్రభుత్వ కార్యాలయాలు,ప్రభుత్వ,ప్రవేట్ పాఠశాలలో ఆయా శాఖల అధికారులు మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు.అధికారులు,పలువురు వక్తలు దేశం కోసం పోరాడిన త్యాగధనుల సేవలను కొనియాడారు.పలుచోట్ల చిన్నారుల సాంస్క ృతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి.



## అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు.

**వాహనాలు సీజ్ చేసి,కేసులు నమోదు చేస్తాం**

**తహశీల్దార్ పి.రమాదేవి**



**మహానంది జనవరి 26 పల్లె వెలుగు** మహానంది మండలం బసాపురం గ్రామంలో అక్రమంగా గ్రావెల్ మట్టి తరలిస్తున్నారని ప్రజల ఫిర్యాదు మేరకు ఎస్సై రామ్మోహన్ రెడ్డితో కలిసి ఆ పరిసరాల్లో తనిఖీలు నిర్వహించినట్లు తహశీల్దార్ పీ.రమాదేవి పేర్కొన్నారు.ఆమె మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తే,కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇప్పటికే మట్టి తరలిస్తున్న వారిని విచారణ చేస్తున్నామని,వారి వాహనాలను స్వాధీనం చేసుకుని,కేసు నమోదు చేస్తామన్నారు.అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సెలవు రోజుల్లో, రాత్రి వేళల్లో మట్టిని తరలిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## కొండూరుకు శాంతి సదావేన సమ్మాన్



**తిరుపతి. జనవరి 26 . పల్లె వెలుగు** తిరుపతి జిల్లా గూడూరు మండల పరిధి విందూరు ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు, రచయిత కొండూరు వెంకటేశ్వరరాజుకు రాష్ట్రీయ శాంతి సదావేన సమ్మాన్ 2025 అవార్డు లభించింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, గోండా పట్టణానికి చెందిన ఆలిండియా సేవా సంస్థ శాంతి ఫౌండేషన్ వారు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ అవార్డును ప్రదానం చేశారు. ఇందుకు సంబంధించిన ద ృవపత్రాన్ని శాంతి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ సునీల్ కుమార్ ఆనంద్ ఆదివారం అంతర్జాలం ద్వారా వెంకటేశ్వరరాజుకు బహుకరించారు.



# ఏలూరులో అంబరాన్నంటిన గణతంత్ర దినోత్సవ సంబరాలు

**పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పది సూత్రాలతో స్వరా?ంధ్ర**
**ఏ2047 లక్ష్యాలను సాధించే దిశగా**
**జిల్లా యంత్రాంగం కృషి చేస్తోంది**
**రైతాంగానికి 4435 కోట్ల రూపాయలను**
**పంట రుణాలుగా అందించాం**
**వ్యవసాయరంగంలో 15 శాతం, పారిశ్రామికాభివృద్ధిలో**
**20 శాతం వృద్ధిరేటు సాధించే దిశగా**
**ప్రణాళిక రూపొందించాం**
**అనుబంధ రంగాలతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు**
**ప్రోత్సహిస్తుస్తున్నాం- జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**
**జాతీయ పతాకావిష్కరణ చేసి, పోలీసుల గౌరవ వందనం**
**స్వీకరించిన జిల్లా కలెక్టర్**

**ఏలూరు, చీఫ్ బ్యూరో జనవరి, 26 పల్లె వెలుగు**
స్వేచ్ఛా భారతావని నిర్మాణానికి సహకరించిన ఎంతో మంది మహోన్నత వీరులకు, స్వాతంత్ర సమరయోధులకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా జిల్లా అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలు జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మన సరిహద్దులను కాపాడే సైనికులకు, అన్నం పెట్టె రైతన్నలకు, సాంకేతికంగా దేశాన్ని ముందుకు నడిపిస్తున్న శాస్త్రవేత్తలకు కృత్ఞతలు తెలియచేద్దామన్నారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పది సూత్రాలతో స్వరా?ంధ్ర ఏ2047 లక్ష్యాలను సాధించే దిశగా జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. వ్యవసాయ ప్రధానమైన ఏలూరు జిల్లాలో వ్యవసాయంతోపాటు పారిశ్రామికాభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయని, వ్యవసాయరంగంలో 15 శాతం, పారిశ్రామికాభివృద్ధిలో 20 శాతం వృద్ధిరేటు సాధించే దిశగా ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ఈ ప్రణాళికలో భాగంగా అనువైన పరిస్థితులను సద్వినియోగం చేసుకుంటూ వ్యవసాయ రంగంతోపాటు ఉద్యాన, ఆక్వా, పాడి పరిశ్రమ వంటి అనుబంధ రంగాలతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో ఆడిట్ టీం ను ఏర్పాటుచేశామని, ప్రతీ ఫిర్యాదుదారుని సమస్యను తెలుసుకుని వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో రోడ్ల పరిస్థితిని మెరుగుపరుస్తున్నామని, ఈ నెలాఖరునాటికి గుంతలను పూర్తిగా పూడ్చి గుంతలు లేని జిల్లాగా తీర్చిదిద్దుతున్నామన్నారు. 682 కిలోమీటర్ల రహదారులకు 98 కోట్ల రూపాయలతో మరమ్మత్తులను చేపట్టామన్నారు. ద్వారకాతిరుమలలో పైలట్ ప్రాజెక్టుగా 750 కిలోవాట్ల సామర్థ్యంగల సోలార్ పార్క్ ను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదిస్తున్నామన్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో నిలిపేందుకు సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి కృతజ్ఞతలు తెలియజేసారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె. పి .ఎస్. కిషోర్,



జాయింట్ కలెక్టర్ పి ధాత్రిరెడ్డి, డి ఎఫ్. ఓ శుభకరణ్, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, డా. కామినేని శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్, అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, జిల్లా రెవిన్యూ అధికారి . వి. విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా..



**నంద్యాల జిల్లా :-ఆత్మకూరు ప్రతినిధి :- జనవరి 27 పల్లె వెలుగు** ఆత్మకూరు పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మోమిన్ షబానా ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను మోమిన్ షబానా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోమిన్ షబానా మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని జనవరి 26వ తేదీన అమల్లోకి వచ్చిందన్నారు. భారతదేశ గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను ఆమె కార్యకర్తలకు వివరించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన కార్యకర్తలు, ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం సప్తగిరి పాఠశాలలో జరుగుతున్న రిపబ్లిక్ డే వేడుకలకు హాజరై జెండా వందనంలో పాల్గొని పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ గణతంత్ర వేడుకల్లో బిజెపి పట్టణాధ్యక్షుడు రవీంద్రారెడ్డి, మండల అధ్యక్షులు వెన్న వెంకటరామిరెడ్డి, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు



**జూపాడుబంగ్లా జనవరి 26 పల్లె వెలుగు** మండల కేంద్రంలోని నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే గిత్త జయసూర్య పుట్టినరోజు వేడుకలు టిడిపి నాయకులు జూపాడ బంగ్లాలో ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలతో, వర్ధిల్లాలని, మరెన్నో సంతోషకరమైన పుట్టినరోజులు వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటున్నారు. పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కే రవి కుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ సుధాకర్, నరసింహ యాదవ్, వెంకటేశ్వర్లు, సుబ్బన్న, దానియేలు, హరీష్ ,స్వాములు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ శకటానికి మొదటి బహుమతి



**కర్నూలు పల్లె వెలుగు** ...76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ శాఖల శకటాల్లో విద్యాశాఖకు చెందిన శకటానికి మొదటి స్థానం లభించింది. వినూత్న రీతిలో ఏర్పాటు చేసిన ఈ శకటం జిల్లా స్థాయిలో హాజరైన అధికారులందరినీ ఆకర్షించింది. విద్యా శాఖలో చేస్తున్నటువంటి నూతన ప్రయోగాలకు శ్రీకారం చుడుతూ ఏర్పాటుచేసిన శకటం లో డిజిటల్ ల్యాబ్, వి. లెర్న్ తదితర ప్రత్యేక అంశాలతో ప్రదర్శితం అవుతుండగా అందులో విద్యార్థులు ముందుగా నిల్చుని, ప్లే కార్డులు ప్రదర్శిస్తూ స్లోగన్లతో నడుస్తూ పూలతో వెళ్లడం లాంటి వైవిధ్యభరితంగా సిద్ధం చేయడంతో ఈ శకటం అందరూ విద్యాశాఖ కృషిని ప్రత్యేకంగా ప్రశంసలందుకున్నది. అలాగే ఈ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలలో దాదాపు 600 మంది విద్యార్థులు పాల్గొని విభిన్న రీతిలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు. స్వాతంత్ర ఉద్యమ చరిత్రను, స్వాతంత్ర ఉద్యమ ప్రస్థానాన్ని వివరిస్తూ నాటకీయంగా విద్యార్థులు ప్రదర్శించడంతో అందరూ ఆశ్చర్యపోయారు. ఇప్పటివరకు జరిగిన అన్ని ఉత్సవాల కంటే ఈ ఏడాది భారీగా విద్యార్థులు పాల్గొనడం, అలాగే శుద్ధిగా తమ ప్రదర్శనను చేసి అందరి మన్ననలు పొందడంతో విద్యాధికారులు చేస్తున్న కృషిని పొగడకుండా ఉండలేకపోయారు. ఆద్యంతము విద్యార్థుల ప్రదర్శిస్తున్న ప్రదర్శనలు తిలకిస్తున్న అధికారులు, హాజరైన ప్రముఖులు కరతాళ ధ్వనులతో ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష విద్యాశాఖ అధికారుల సమిష్టి కృషి, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సమైక్యతాతత్వమే విజయానికి కారణమంటూ జిల్లా విద్యాధికారి కితాబు ఇవ్వడం విద్యాశాఖ హుందాతనాన్ని పెంచింది. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో మార్గదర్శకత్వంలో చేస్తున్న ఈ ప్రయత్నాలు సతాలీతాలు దిశగా ప్రయాణిస్తున్న సందర్భంలో విద్యాశాఖకు మరింత బలాన్ని ఇచ్చింది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా అపార్ నమోదులో కనీ విని ఎరుగనిరీతిలో నాలుగు లక్షల 41 వేల మంది పైచిలుకు విద్యార్థులను నమోదు చేయించిన కర్నూలు విద్యాశాఖ అధికారులు, దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పరీక్ష పే చర్చ లో జాతీయస్థాయిలో రెండవ స్థానాన్ని ఆక్రమించి కర్నూలు విద్యాశాఖ విజయపతాకాన్ని ఎగురవేసింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ మీటింగ్లోనూ తొలి 5 స్థానాల్లో ఏ గ్రేడ్ ను సాధించి కర్నూలు విద్యాశాఖ చరిత్ర సృష్టించింది. ఇంతటి ఘనవిజయాలను పొందుతున్న విద్యాశాఖ అందరి సమన్వయంతో సమిష్టి తత్వంతో సమైక్యత భావంతో నిశ్శబ్ద విజయాలను సాధించడం పట్ల ఇతర శాఖల అధికారులు ప్రజలు అచ్చెరువు నొందుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి ఎస్ శ్యామ్యూల్ పాల్ మాట్లాడుతూ పొగడ్తలకు పొంగిపోకుండా, విమర్శలకు కృంగి పోకుండా రాబోయే 10వ తరగతి పరీక్షల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేయాలని కోరుకుంటున్నాను అని ఇది సమిష్టి విజయంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలలోనే ఉత్తమ అధికారిగా జిల్లా విద్యాధికారి ప్రశంస పత్రం అందుకోవడం గమనార్హం.

## వసంతపంచమికి పనులు ప్రారంభం



**కొత్తపల్లి : జనవరి 26 పల్లె వెలుగు** ఫిబ్రవరి 2వ తేదిన మండలంలోని శివపురం గ్రామం సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన ఏకైక సరస్వతి క్షేత్రమైన కొలనుభారతి దేవి అమ్మవారి పుట్టీన రోజును పురష్కరించుకొని వసంత పంచమి వేడుకలు దేవాదాయ శాఖ వారు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తారు. వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా శివపురం సర్పంచు చంద్రశేఖర్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి అజ్మతున్నీస పనులు ఆదివారం పనులు ప్రారంభించారు. కొలనులోని బురధ తొలగించుట, ఆలయ ప్రాంగణానికి పందిళ్లు వేసేందుకు, వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ స్థలం. నీటీ ట్యాంకులను శుభ్రం చేయడం వంటి పనులు మొదలు పెట్టారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఈఓ రామలింగారెడ్డితో కలిసి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**విద్యార్థుల సందడి** ఆదివారం కావడంతో కొలనుభారతి క్షేత్రంలో విద్యార్థులు సందడి చేశారు. కర్నూలు మాస్టర్స్ కళాశాల విద్యార్థినిలు ఆలయాన్ని సందర్శించి, అమ్మవారిని దర్శించుకొన్నారు. అదేవిధంగా చారుఘోషిని నది కొలనువద్ద, ఆలయ ప్రాంతంలో పండగ వాతావరణం నెలకొంది. ప్రక్కనే ఉన్న సప్త శివాలయాలల్లోని దేవతా మూర్తులను దర్శించుకొని, నందికి పూజలు చేసుకొన్నారు.

## హత్యకు గురైన ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న కుటుంబానికి అండగా నిలిచిన ఎం.పి బస్తిపాటి నాగరాజు

**హతుడి కుటుంబ సభ్యులకు రూ.50 వేల చెక్కును అందజేసిన ఎం.పి**
**ఈరన్న భార్యకు అంగన్వాడీ ఉద్యోగం తో పాటు, పిల్లల చదువుల**
**బాధ్యత తానే తీసుకుంటానన్న ఎం.పి నాగరాజు**

**కర్నూల్ పల్లె వెలుగు** .కర్నూలు జిల్లా ఆలూరు మండలం అరికెర గ్రామంలో హత్యకు గురైన ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న కుటుంబానికి ఎం.పి బస్తిపాటి నాగరాజు అండగా నిలిచారు.. ఈరన్న కుటుంబాన్ని పరామర్శించిన ఎం.పి , కుటుంబ సభ్యులకు రూ.50 వేల చెక్కును అందజేశారు.. మృతుడి భార్యకి అంగన్వాడీ ఉద్యోగం ఇప్పించడంతో పాటు , చదువుకుంటున్న ఇద్దరు పిల్లల చదువుల బాధ్యత పూర్తిగా తానే తీసుకుంటానని భరోసానిచ్చారు... అనంతరం మీడియాతో మాట్లాడిన ఎం.పి నాగరాజు ఈరన్నను టిడిపి నాయకులే హత్య చేశారని వైకాపా నాయకులు ఆరోపిస్తున్నారని, హత్య పై పోలీసు విచారణ జరుగుతుందని, విచారణలో అన్ని విషయాలు బయటకు వస్తాయాన్నారు.. చట్టం ఎవరికి చుట్టం కాదని, చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందన్నారు.. ఇక ఈరన్నను హత్య చేసిన వారు ఏ పార్టీకి చెందిన వారైనా సరే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.. దాడులు, హత్యలకు పాల్పడితే సొంత పార్టీ నేతలైన సరే ఉపేక్షించేది లేదని సీ.ఎం చంద్రబాబు తెలిపారని, హత్యా రాజకీయాలను కూటమి ప్రభుత్వం ప్రోత్సహించదన్న ఎం.పి నాగరాజు రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు... ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేంద్రప్ప, కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు శ్రీను, వెంకట రాముడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



## యోగాలో అవినాష్ శెట్టికి ఉత్తమసేవా ప్రశంస పత్రం

**- అందించిన జిల్లా కలెక్టర్ రంజిత్ భాష**



**కర్నూలు పల్లె వెలుగు** ..యోగా మాస్టర్ అవినాష్ శెట్టికి ఉత్తమ ప్రశంసా పత్రం దక్కింది. ఆదివారం కర్నూలు పెరేడ్ గ్రౌండ్స్లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జీల్లా కలెక్టర్ రంజిత్ బాషా అవినాష్కు ప్రశంసా పత్రం అందించారు. 2012 లో జిల్లాలో యోగ శిక్షణా శిబిరాలు నిర్వహణను ఆయన ప్రారంభించారు. 12 సంవత్సరాలుగా యోగా రంగంలో ఆయన చేస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించింది. వందలాది మందికి యోగాలో శిక్షణ ఇచ్చారు. ఆయన ఆధ్వర్యంలో 100 మంది జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. 8 మంది అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. కరోనా సమయంలో వ్యాధి బారిన పడ్డ వారికి యోగా ద్వారా ట్రీట్మెంట్ ఇవ్వడంలో అవినాష్ శెట్టి కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం జాతీయ యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. భవిష్యత్తులో యోగ కు మరింత ఆదరణ తీసుకువచ్చేందుకు కృషి, చేస్తానని ఈ సందర్భంగా అవినాష్ శెట్టి చెప్పారు.

## ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా నిరాశ్రయులకు కౌన్సిలర్ చిన్న రాజు అల్పాహారం అందజేత.



**నందికొట్కూరు జనవరి 26 పల్లె వెలుగు** ఎమ్మెల్యే గిత్త జయ సూర్య జన్మదిన పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోనే నిరాశ్రయుల వసతి గృహం నందు మొదటి వార్డ్ కౌన్సిలర్ చిన్నరాజు వృద్ధులకు అల్పాహారమును పంపిణి చేశారు.. ఈ కార్యక్రమంలో ఏబీయం పాలెం టిడిపి టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.



**నందికొట్కూరు జనవరి 26 పల్లె వెలుగు** . భారతదేశ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం మున్సిపాలిటీ ఆవరణలో కమిషనర్ ఎస్ బేబీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ రాసి సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ గాంధీ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు భారత జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం గణతంత్ర వేడుకలను ఉద్దేశించి చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలవ డానికి కారణం దేశ సార్వభౌమాధికార, సర్వసత్తాక, సాన్యవాద, లౌకిక రాజ్యాంగ వెలుగుందడానికి ప్రధాన కారణం దృఢమైన రాజ్యాంగమేనన్నారు. నేడు భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన దినమని, దేశంలోనే పౌరులకు స్వేఛ్ఛ సమానత్వం హక్కుల కల్పించి గొప్ప ఘనమైన రాజ్యాంగం భారత రాజ్యాంగం అని కొనియాడారు .. అందుకు విశేష కృషి చేసిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ రాహుఫ్, చాంద్ బాషా, నాయకులు డి రమేష్, మున్సిపల్ డి ఈ, ఏ ఈ, టిపిఓ మరియు మున్సిపల్ సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com